# చైతన్యం

జూలై 2024

రు. 20/-

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక








బడ్జెట్ ప్రవేశపెడ్తున్న
శ్రీ భట్టి విక్రమార్క


తెలంగాణ కొత్త గవర్నర్
శ్రీ జిష్ణు దేప్ వర్మ






వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**

# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జులై 2024

సంపుటి -13 సంచిక - 10


## ఈ సంచికలో....


సంపాదకీయం 4

కేంద్ర బడ్జెట్ 7

తెలంగాణ బడ్జెట్ 9

వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్ 10

బ్రహ్మ ఖండం 13

పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు 15

సంభాషణ సంస్కృతం 21

ఆదిశంకరుల జయంతి సందర్భంగా 24

భక్తిజ్ఞాన విభాగాల పరిశీలన 31

పగలబోయే వార్త 35

వార్తా విశేషాలు 39

తెలుగు సాహిత్య చరిత్ర 48

గళ్ళనుడి కట్టు 49



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## 2024 ---25 తెలంగాణ వార్షిక బడ్జెట్

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది.

తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టా-రు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే స్వప్నాన్ని సాకారం చేసిన సోనియాగాంధీకు కృతజ్ఞతలు చెబుతూ తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను 'ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క' అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.. ఈ పూర్తి స్థాయి బడ్జెట్ పేదల సంక్షేమానికి, సేద్యానికి అగ్ర తాంబూలం ఇచ్చింది. రూ 2. 91 లక్షల కోట్ల బడ్జెట్ లో, సంక్షేమం, వ్యవసాయ రంగాలకే 1. 10 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి, తమ ప్రా-ధాన్యత ను చాటింది. ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేసి, సంక్షేమం, సాగు రంగాలే గుండెగా 2024 - 25 బడ్జెట్ ను ఉపముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క జూలై 25 గురువారం రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమ పథకాలకు రూ 63 వేల కోట్లు కేటాయించడం ద్వారా సంబంధిత వర్గాల సంక్షేమం, అభివృద్ధే తమ లక్ష్యమని ప్రభుత్వం వివరించింది. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన భరోసా ప్రకారం వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయించింది. ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు కేటాయించడం లోను ప్రభుత్వం ప్రాధాన్యత నిచ్చింది. వీటికే ప్రత్యేకంగా రూ 47. 167 కోట్లను ఇవ్వడమే ఇందుకు సాక్ష్యం. అంతేకాక గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి పైన శ్రద్ధ చూపిస్తూ రూ 10 వేల కోట్లు కేటా-యించింది.

### అప్పులపై ఆందోళన --- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తొమ్మిదేళ్లలో తలసరి రాష్ట్ర ఋణభారం 8.7రెట్లు పెరుగుదల. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమం సన్నగిల్లి, అభివృద్ధి అడుగంటి, రాష్ట్రం అప్పుల పాలైంది. వ్యవస్థను గాడిలో పెట్టడమే మేం ఎదుర్కొం-టున్న సవాల్. ఇందిరమ్మ వాగ్దానాన్ని నెరవేరుస్తాం అని బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క అన్నారు . రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మారుస్తాం అని ప్రగల్భాలు పలికిన గత పాలకులు అన్ని రంగాల్లో వి-ఫలమయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నా సంక్షేమాన్ని విస్మరించకుండా గత డిసెంబర్ నుంచి నేటి వరకు రూ 34, 579 కోట్లను వివిధ పథకాలపై ఖర్చు చేశాం. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తాం అని ఉప ముఖ్య మంత్రి భట్టి శాసనసభలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా అన్నారు.

ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతి పక్ష నేతగా మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ జులై 25 వ తేదీన శాసన సభలోకి తొలి సారిగా అడుగు పెట్టారు. భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించే సమ-యానికి అసెంబ్లీ హాలులోకి అడుగు పెడుతూ, ప్రసంగం పూర్తి కాగానే వెలుపలికి వచ్చిన కేసీఆర్, మీడియా పాయింట్ కు చేరుకొని, అసెంబ్లీ మీడియా పాయింట్ లో కేసీఆర్ మాట్లాడుతూ ... .. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసిందని, అందర్నీ వెన్నుపోటు పొడి-చిందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బడ్జెట్ ను చూస్తుంటే ఇది రైతు శత్రు ప్రభుత్వం అని వాస్తవానికి దూరంగా బడ్జెట్ ఉందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్య-వసాయ, పారిశ్రామిక ఐటీ పాలనపై నిర్దిష్టమైన విధానం లేదని,ఉప ముఖ్య మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తీవ్రస్థాయిలో ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడతామని హెచ్చరించారు .

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 3 నుంచి 13 వరకు అమెరికా పర్యటనకు వెళుతున్నందున ఒకటో తేదీన మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమెరికా పర్యటనకు సీఎం తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ఇతర శాఖల అధికారులు వెళ్లను-

న్నట్లు సమాచారం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ఆసక్తి కరంగా ఉండడంతో వారితో చర్చలు జరిపేందుకు సీఎం వెడుతున్నట్టు సమాచారం.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం: సీఎం రేవంత్ రెడ్డి

దేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించాలంటే హైదరాబాద్ అభివృద్ధికి నిధులివ్వాలి అని ప్రధానికి స్పష్టంగా చెప్పాం.మూసీ అభివృధికి, మెట్రో విస్తరణకు, ఫార్మా అభివృధికి నిధులు కోరాం. ఐఐఎం, సైనిక్ స్కూల్ ఇవ్వాలని కోరాం. ప్రధానికి అన్నీ స్పష్టంగా చెప్పాం. అయినా పట్టించుకోలేదు. విభజన హామీలను విస్మరించింది మోదీ ప్రభుత్వం .కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష ప్రదర్శిస్తోందని, కక్షపూరితంగా వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. విభజన హామీల అమలులో నిర్లక్ష్యం వహించిందని, నిధుల కేటాయింపులో, వివిధ అనుమతులు ఇవ్వడం లో తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో తెలంగాణ కు అన్యాయం అనే అంశంపై శాసన సభలో జరిగిన చర్చలో, ఆ తరువాత, తీర్మానం ప్రవేశపెట్టే సమయంలో సీఎం మాట్లాడారు.

తెలంగాణ సహా వివిధ రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు: తెలంగాణ కొత్త గవర్నర్ గా జిష్ణు దేవ్ వర్మ నియమితులయ్యారు. 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ లను నియమించింది కేంద్ర ప్రభుత్వం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది .

ఏపీ వార్తలు:

రాష్ట్ర ఆర్థిక దుస్థితిపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి

గత ఐదేళ్ళలో రాష్ట్రాన్ని విషవలయం గా మార్చేశారు. ఉన్న నిధులను మళ్లించి ఆస్తులను తాకట్టు పెట్టడమే కాక, పెద్ద ఎత్తున అప్పులు చేశారు. అప్పు చేసినా కూడా మూలధనం తగ్గించేశారు. దీని ఫలితంగా ఉత్పత్తి లేక, రాబడి తగ్గిపోయింది. పన్నులు, అప్పులు పెరిగిపోయాయి. అదే మా ప్రభుత్వంలో రూ 100 అప్పు చేస్తే రూ 59. 5 ఆస్తులు సృష్టించేందుకు ఖర్చు చేశాం. అదే జగన్ ప్రభుత్వంలో అయితే రూ 100 అప్పు చేస్తే కేవలం రూ 22. 54 నే ఆస్తుల కల్పనకు వెచ్చించింది. జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం రూ 12, 93, 261 కోట్లు. జగన్ అసమర్థ పాలన వల్ల గత ఐదేళ్ళలో రూ 6. 94 కోట్ల స్థూల ఉత్పత్తి నష్టం జరిగింది. మరో వైపు రాష్ట్రానికి రాబడి తగ్గి అప్పులు పెరిగి పోయి, అప్పుల చెల్లింపుల మొత్తం భారం రూ 9. 74 లక్షల కోట్లకు చేరిపోయింది. ఒక్క జగన్ ప్రభుత్వంలోనే ఈ అప్పుల, చెల్లింపుల భారం రూ 5, 99, 261 కోట్లు అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం జులై 26న రాష్ట్ర శాసనసభలో వెలువరించిన శ్వేతపత్రంలో ప్రకటించారు.

దేశీయ వార్తలు : కార్గిల్ వీరులకు పార్లమెంటు , రాష్ట్రపతి నివాళులు

25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నాటి యుద్ధంలో ప్రాణాలు అర్పించిన 500 మందికి పైగా వీర సైనికులకు పార్లమెంటు లోని ఉభయ సభల సభ్యులు కొద్దిసేపు మౌనం గా నిలబడి నివాళులర్పించారు . రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎక్స్ ' వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ అమర జవాన్లకు నివాళులర్పించారు. మన సైనికుల త్యాగం, సేవ రాబోయే తరాలకు స్ఫూర్తి అన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్ ) జనరల్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధిపతులు సైతం కార్గిల్ వీరులకు అంజలి ఘటించారు.

ఉక్రెయిన్ పర్యటించబోతున్న నరేంద్ర మోదీ

రష్యా దండయాత్ర తో గత రెండేళ్లుగా యుద్ధ భూమిలో నలిగిపోతున్న ఉక్రెయిన్ లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. వచ్చేనెలలో అయన కీవ్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆగస్టు 23 న మోడీ ఉక్రెయిన్ కు వెళ్లి

ఆ దేశాధ్యక్షుడు ఓలొదిమిర్ జెలెన్ స్కీ తో భేటీ కానున్నట్లు సమాచారం. 2022 తరువాత ప్రధాని మోదీ క్లివ్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి వరుసగా విజయం సాధించిన మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి అభినందనలు తెలియజేసారు .

పారిస్ ఒలింపిక్స్ కు రికార్డు స్థాయిలో 24 మంది ఎల్పీ యూ విద్యార్థులు

పారిస్ లో శుక్రవారం నుంచి ప్రారంభమైన 2024 ఒలింపిక్ క్రీడల్లో తమ విద్యాసంస్థకు చెందిన 24 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్పీయూ )ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రపంచ స్థాయిలో జరుగుతున్నఈ ప్రతిష్ఠాత్మక క్రీడలకు భారత్ నుంచి వెళ్లిన మొత్తం క్రీడాకారుల్లో ఎల్పీయూ విద్యార్థుల వాటా 21 శాతం ఉండటం తమకు గర్వకారణంగా పేర్కొంది . చదువుతో పాటు క్రీడలకు తమ విశ్వవిద్యాలయం ప్రాధాన్యత నివ్వడం దీనికి తార్కాణమని పేర్కొంది.

నేడు నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం

నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం ప్రధాని మోదీ అధ్యక్షతన శనివారం ఉదయం రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగింది. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంపై దృష్టి సారిస్తూ రూపొందించిన 'వికసిత భారత్ 2047 ' అజెండాపై ఇందులో చర్చించనున్నారు. ఈ సమావేశానికి హాజరు కావడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. కేంద్ర బడ్జెట్ లో జరిగిన అన్యాయానికి నిరసనగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీన్ని బహిష్కరించాలని నిర్ణయించడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ సీఎం సిద్దరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు ఇందులో పాల్గొనడం లేదు అలాగే తమిళ్ నాడు, కేరళ, పంజాబ్ సీఎం లు కూడా దూరంగా ఉండనున్నట్లు సమాచారం .

అంతర్జాతీయ వార్తలు :

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ --- కమలా హారిస్

డెమొక్రటిక్ పార్టీ నుంచి అమెరికా అధ్యక్ష అభ్యర్థి గా కమలా హారిస్ పోటీ ఖరారైంది. ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని ఆమె 'ఎక్స్ ' లో అధికారికంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు పై కూడా సంతకం చేసినట్లు ప్రకటన చేశారు. అన్ని ఓట్లు పొందేందుకు కృషి చేస్తానని, నవంబర్ లో ప్రజా బలమే గెలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు ప్రకటించడంతో, కమలా హారిస్ వివిధ పక్షాల మద్దత్తు కూడగట్టి, పోటీ లో నిలబడ్డారు.

ప్రజా వాంఛ :

కొత్త ప్రభుత్వం వచ్చింది. కొత్తగా బడ్జెట్ తీసుకొచ్చి, మన కందరికీ చాలా ఉపయోగమైన విధానాలు ప్రవేశ పెడుతుంది. కొత్త పరిశ్రమలు స్థాపించి, మన అందరికీ ఉద్యోగాలు వచ్చేటట్టు చూస్తుంది. వ్యవసాయ రంగంలో ఉన్న వారికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తుంది. ధరలు తగ్గుతాయి. మనకి ఇల్లు ఇస్తుంది. రోడ్లు బాగు పడి, మన ఊళ్ళు బాగుపడతాయి అనుకుంటూ, ప్రజలంతా ఇలాంటి ఊహల్లో, కోటి ఆశలతో ఉంటారు. అంతేగాని ప్రభుత్వం దగ్గర ఎంత మూలధనం ఉంది? ఎంత అప్పుల్లో ఉంది? అని ఆలోచించరు. కావున ప్రభుత్వాలు ప్రజల కోరికలను, వారి అవసరాలను అత్యంత శ్రద్ధతో తీరుస్తాయని, తీర్చాలని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది .



సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# పేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతి వికసిత భారత్ లక్ష్యాలుగా కేంద్ర బడ్జెట్ 2024-25

కొత్త రామానందం

ది. 23 జులై 2024 మంగళవారం రోజున, పార్లమెంట్ లో ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు రు. 48.20 లక్షల కోట్లతో పూర్తి స్థాయిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. తొమ్మిది ప్రాధాన్య అంశాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసుకున్నది. అవి ఉపాధి కల్పన మరియు నైపుణ్యాభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి, వ్యవసాయ రంగంలో ఉత్పాదత పెంపు, సామాజిక న్యాయం,పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత-మౌళిక వసతులు, ఆవిష్కరణలు-పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవలు మరియు అత్యాధునిక సంస్కరణలు. వీటినే ధ్యేయంగా చేసుకుని బడ్జెట్ రూపొందించారు. భారత్ లో నిరుద్యోగం 9.2 శాతానికి చేరిందని, 'పి ఎం ప్యాకేజి' క్రింద రాబోయే 5 సంవత్సరాలలో 4.1 కోట్ల యువతకు లబ్ది చేకూరేలా రు. 2 లక్షల కోట్లతో పథకాలను ప్రకటించారు. ఉపాధి నైపుణ్యాభివృద్ధికి రు. 2 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధికి 2. 66 లక్షల కోట్లు, మౌళిక సదుపాయాలకు 11. 11 లక్షల కోట్లు, రైల్వేలకు రు. 2.62 లక్షల కోట్లు (అందులో 1.08 లక్షల కోట్లు భద్రత కోసం వినియోగిస్తారు). ఉపాధి, నైపుణ్యం, ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలు, మధ్యతరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు.

## వేతనజీవులకు ఆదాయపు పన్ను ప్రయోజనం:

ఆదాయపు పన్ను సడలింపుపై కొండంత ఆశతో చూసిన వేతనజీవికి విత్తమంత్రి ఊరట కల్పించారు. అయితే ఈ ఊరట కొత్త పన్ను విధానంలో రిటర్నులు సమర్పించేవారికి మాత్రమే ఇవ్వనున్నారు. ఇప్పటిదాకా రు. 50 000 గా ఉన్న ప్రామాణిక తగ్గింపు (స్టాండర్డ్ డిడక్షన్) కొత్త పన్ను విధానంలో రిటర్నులు దాఖలు చేసేవారికి మాతరం రు. 75 000 లకు పెంచుతున్నట్లు విత్తమంత్రి ప్రకటించారు. కుటుంబ ఫించనుదారులకు ప్రస్తుతం రు.. 15 వేలుగా స్టాండర్డ్ డిడక్షన్ 25 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పాత విధానంలో ఉన్నవారిని పట్టించుకోకపోవడంతో వారు ఉసూరుమన్నారు. కొత్తపన్ను విధానం ఎంచుకున్నవారికి ఏడు లక్షల డెబ్బై వేలవరకు ఎలాంటి పన్ను చెల్లించక్కరలేదు. ఇదికాక కొత్తపన్ను స్లాబ్ రేట్లను సవరించారు. రు. 3 లక్షల వరకు పన్ను లేదు. రు. 3-7 లక్షల వరకు 5 శాతం, 7-10 లక్షల వరకు 10 శాతం, 10-12 లక్షల వరకు 15 శాతం, 12-15 లక్షల వరకు 20 శాతం, ఆపైన 30 శాతం వరకు పన్ను విధిస్తారు. దీంతో ఉద్యోగులకు రు. 17 500 వరకు ఆదా చేస్తారని తెలిపారు. రు. 10 లక్షల లోపు స్వదేశీ విద్యారుణాలపై 3% వడ్డీ రాయితీ విద్యార్థుల చదువుకోసం మోడల్ స్కిల్ పథకంలో మార్పులు రావడం వల్ల సుమారు 25 000 మందికి ఏటా సాయం అందుతుంది. ఇక స్వదేశీ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య కోసం రు.10 లక్షలవరకు ఋణాన్ని అందుతుంది. లోను మొత్తంపై 3 శాతం వార్షిక వడ్డీ రాయితీకి ఈ-వోచర్లు నేరుగా విద్యార్థులకు అందజేస్తారు.

## స్టాక్ మార్కెట్ లాభాలపై పన్నుపోటు:

స్టాక్ మార్కెట్ ఈక్విటీ పెట్టు-

బడులపై లభించే స్వల్పకాలిక మూలధన లాభాల(ఎస్ టి సి జి) పై ప్రస్తుత పన్ను శాతం 15% కాగా దీన్ని 20 శాతానికి పెంచారు. ఒక ఏడాది లోపు కాల వ్యవధిలో లభించిన మూలధన లాభాలను స్వల్పకాలిక లాభాలుగా పరిగణిస్తారు. ఒక ఏడాది తర్వాత లభించిన మూలధన లాభాలను (ఎల్ టి సి జి) అవుతాయి. దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను ఇప్పటివరకు 10% కాగా, దీన్ని 12. 5% శాతానికి పెంచారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై ఆర్జించిన దీర్ఘకాలిక లాభాలపై రు. లక్ష వరకు మినహాయింపు ఉంది. అంతకు మించిన లాభాలపైనే పన్ను చెల్లించాలి. ఈ పరిమితిని ప్రస్తుత బడ్జెట్లో రు. 1. 25 లక్షలకు పెంచారు. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ కాంట్రాక్టును విక్రయిస్తే వచ్చే ప్రీమియం పై మార్పు చేసి 0. 1 శాతానికి, 0. 2 శాతానికి సవరించారు. అక్టోబరు 1 నుంచి ఎస్ టీటీ పెంపు అమల్లోకి రానుంది.

## స్థిరాస్తి లావాదేవీల్లో:

ప్రస్తుత విధానంలో, రెండేళ్లకు పైగా కొనసాగించిన దీర్ఘకాలిక స్థిరాస్తిని అమ్మినప్పుడు మూలధన లాభాలపై ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటు తర్వాత (after indexation benefit) 29% పన్ను చెల్లించాలి. ప్రస్తుత బడ్జెట్ లో దీన్ని సవరించారు. 20% పన్నును 12. 5% కు తగ్గించింది. అయితే ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటును పూర్తిగా రద్దు చేసింది. మూలధన ఆస్తులను విక్రయించినప్పుడు వచ్చే లాభం మొత్తంపై 12. 5%పన్నును నేరుగా చెల్లించాలి. 2001 కి ముందు కొన్న ఆస్తులకు ద్రవ్యోల్బణ స్సూచీ సర్దుబాటు చేసుకునే వీలుంది.

## కొలువులు - ప్రోత్సాహ చర్యలు:

కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి ఒక నెల వేతనాన్ని (గరిష్ఠంగా రు. 15 వేలు) బోనసుగా మూడు వాయిదాలలో ఇస్తారు. ఇది 2. 1 కోట్ల మంది యువతకు లబ్ధి చేకూరుతున్నాడని అంచనా. ఉత్పాదక రంగంలో ఉపాధి కల్పనకు ప్రోత్సహించేందుకు ఉద్యోగికి, యజమానికి ప్రోత్సాహాలుంటాయి. ప్రతి కొత్త ఉద్యోగికి ఈ పి ఎఫ్ ఓ వాటాగా యజమానులు చెల్లించేందుకు రెండేళ్లపాటు నెలకు రు.3 వేలవరకు అందిస్తారు. దీనివల్ల 50 లక్షల ఉద్యోగాలు అదనంగా వస్తాయి.

## బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాల తగ్గింపు:

బంగారం వెండిపై 10% బి సి జి ఉండగా దీన్ని 5% కి పరిమితి చేస్తారు. అదనంగా విధిస్తున్న వ్యవసాయ మౌలికవసతుల అభివృద్ధి సుంకం 5%నుంచి 1%శాతానికి పరిమితం చేస్తారు. దీనివల్ల 10 గ్రా బంగారం ధర రు. 6200, వెండి ధర రు. 3000 తగ్గింది.

## అంకురాలకు (start -ups) ఉపశమనం:

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వీలుగా అన్ని తరగతుల పెట్టుబడిదారులకు ఏంజిల్ పన్నును తొలగిస్తున్నారు. ముద్రాయోజన ఋణాల పరిమితి పెంపు: ప్రధానమంత్రి ముద్రాయోజన పథకంలోని లబ్ధిదారులు తమ పాత రుణాలు చెల్లించిన పారిశ్రామికవేత్తలకు రు . 20 లక్షల వరకు హామీ లేని సూక్ష్మ ఋణాలు సిడ్బి శాఖలు అందిస్తుంది.

## నేషనల్ పెన్షన్ స్కీం పథకంలో మైనర్లు చేరవచ్చు:

'ఎన్ పి ఎస్ వాత్సల్య' లో మార్పులు చేశారు. 18 సం|| లోపు బాలబాలికల పేరుతో తల్లితండ్రులు/ సంరక్షకులు ఈ ఖాతా తీసుకుని పిల్లలకు భద్రత కల్పించుటకు రూపకల్పన చేశారు. ఇది స్వచ్చంద పొదుపు లాంటిది. ఇందులో మదుపు చేసిన సొమ్ము సెక్షన్ 80 సిసి (1బి) క్రింద రు. 50 000 పన్ను రాయితీ లభిస్తుంది. ఖాతాదారు పదవీ విరామణ తర్వాత (60ఏళ్ళు) ఎన్ పి ఎస్ నిధిలో 60% ఒకేసారి తప్పనిసరిగా తీసుకోవచ్చు. మిగతా శాతంతో యాన్యుటీ పథకాలలో మదుపు చేసి , వాటిపై వచ్చే వడ్డీ పింఛను రూపంలో పొందాలి.


# తెలంగాణ బడ్జెట్ 2024-25

వ్యవసాయానికి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ 2024-25 సంవత్సర తెలంగాణా బడ్జెట్ ను ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి అయిన శ్రీ భట్టి విక్రమార్క, జూలై 25 వ తేదీన తెలంగాణా శాసనసభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ లోని ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నాయి:



| | | |
|---|---|---|
| రాష్ట్ర బడ్జెట్ | : | రు. 2,91,059 కోట్లు |
| రెవెన్యూ వ్యయం | : | రు. 2,20,945 కోట్లు |
| మూలధన వ్యయం | : | రు. 33,487 కోట్లు |
| కేటాయింపులు: | | |
| వ్యవసాయ శాఖ | : | రు. 72,659 కోట్లు |
| ఎస్సీ సంక్షేమం | : | రు. 33,124 కోట్లు |
| పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి | : | రు. 29,816 కోట్లు |
| నీటి పారుదల శాఖ | : | రు. 22,301 కోట్లు |
| విద్యా రంగం | : | రు. 21,292 కోట్లు |
| ఎస్టీ సంక్షేమం | : | రు. 17,056 కోట్లు |
| బి సి సంక్షేమం | : | రు. 9,200 కోట్లు |
| మైనారిటీ సంక్షేమం | : | రు. 3,003 కోట్లు |
| స్త్రీ, శిశు సంక్షేమం | : | రు. 2,736 కోట్లు |
| ప్రజా పంపిణీ | : | రు. 3,836 కోట్లు |
| గృహజ్యోతి పథకం | : | రు. 2,418 కోట్లు |
| హోం శాఖ | : | రు. 9,564 కోట్లు |
| వైద్యం, ఆరోగ్యం | : | రు. 11,468 కోట్లు |
| ట్రాన్స్ కో, డిస్కం లు | : | రు. 16,410 కోట్లు |
| గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి | : | రు. 10,000 కోట్లు |
| మెట్రో వాటర్ వర్క్స్ | : | రు. 3,385 కోట్లు |
| ఆర్ అండ్ బి శాఖ | : | రు. 5,790 కోట్లు |
| జి హెచ్ ఎం సి | : | రు. 3,065 కోట్లు |
| రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ | : | రు. 1,525 కోట్లు |
| మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ | : | రు. 1,500 కోట్లు |
| పరిశ్రమల శాఖ | : | రు. 2,762 కోట్లు |
| పశు సంవర్ధకం | : | రు. 1,980 కోట్లు |
| అడవులు పర్యావరణం | : | రు. 1,064 కోట్లు |
| ఉద్యానవనం | : | రు. 737 కోట్లు |
| ఐటిఐ ల ఆధునీకరణ | : | రు. 300 కోట్లు |
| రు. 500గ్యాస్ సిలిండర్ పథకం | : | రు. 723 కోట్లు |
| హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ | : | రు. 500 కోట్లు |
| విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణ | : | రు. 100 కోట్లు |
| పాతబస్తీ వరకు మెట్రో విస్తరణ | : | రు. 500 కోట్లు |
| ఎం ఎం టి ఎస్ | : | రు. 50 కోట్లు |

# చైతన్యం సంకల్పబలం వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్




చైతన్యం వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్ జూలై 10న ఘనంగా జరిగింది. ఛాంపియన్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ మరియు ఏషియన్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టి-ఫికెట్స్ పాల్గొన్న రచయితలందరికీ ప్రదానం చేయటం జరిగింది. ఈ ఫంక్షన్ కి ఎం ఎల్ ఎ గౌరవనీయులు శ్రీ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మన చైతన్యం రచయిత్రి శ్రీమతి భారతి లక్ష్మి యాంకర్ గా వ్యవహరించారు. అవార్డ్ గ్రహీతలందరికీ చైతన్యం సంకల్పబలం అభినందనలు తెలుపుతోంది.


\- ఎడిటర్















వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN
WORLD RECORDS
చైతన్యం


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN
WORLD RECORDS


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN
WORLD RECORDS


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN



17
BHARATI
LAKSHMI GARU
Chaitanyam Pathrikam for for over 10 years.
Magazine anchor
Wrote various articles.


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN
WORLD RECORDS


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్


ASIAN
WORLD RECORDS


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN

వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN


వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN

BHARATI
LAKSHMI GARU

ASIAN World Records
Certificate

వరల్డ్ రికార్డ్స్ ఫంక్షన్
ASIAN

# బ్రహ్మఖండం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

10. వ. అధ్యాయం

పాప నాశన తీర్థ ప్రశంస.

వేతాల వరద తీర్థంలో స్నానం చేసాక, గంధమాదన పర్వతానికి వెళ్ళాలి.ఆ పర్వతం మీద సిద్ధులు, కిన్నరులు,లక్ష్మీదేవి, భూదేవి, విష్ణుమూర్తి,,సరస్వతి బ్రహ్మ,గణపతి , కుమారస్వామి, మొదలయిన దేవతలు ఉంటారు. రాముడు సేతువు నిర్మించాక రామాజ్ఞతో మానవులు కూడా ఈ పర్వతాన్ని సేవిస్తున్నారు.

" ఓ గంధమాదన పర్వతమా!నేను నిన్ను పాదాలతో ఎక్కుతున్నాను. పాదాలతో తొక్కుతున్నాను. క్షమించు. నీ పర్వత శిఖరాలపై ఉన్న శివుని నాకు చూపించు" అని గంధమాదన పర్వతాన్ని ప్రార్థించాలి. పర్వతానికి దగ్గరలో ఉన్న సముద్రపు నీటిలో పిండ ప్రదానం చేయాలి. ఈవిధంగా చేస్తే యుగాంతం వరకు

పితృదేవతలు తృప్తి చెందుతారు. తరువాత పర్వతంపైన ఉన్న పాప వినాశన తీర్థం చేరుకోవాలి. ఆతీర్థాన్ని స్మరిస్తే మరుసటి జన్మ ఉండదు. ఆ తీర్థంలో స్నానం చేస్తే,వైకుంఠానికి చేరుకుంటారు.

హిమాలయ పర్వతాలకి దగ్గరలో, బ్రహ్మ ఆశ్రమానికి దగ్గరలో, ఒక మునీశ్వరుని ఆశ్రమం ఉంది. ఆ ఆశ్రమానికి " ధ్రుఢమతి" అను పేరుగల శూద్రుడు వచ్చి, కులపతిని కలుసుకొని " మునీశ్వరా! నాకు తపస్సు చేయాలని ఉంది. ధర్మం ఆచరించాలని ఉంది. యజ్ఞం చేయాలని ఉంది. నన్ను యజ్ఞ దీక్షితుని చేయండి. నేను శూద్ర వంశంలో పుట్టాను. మీకు శుశ్రూష చేస్తాను" అని ప్రార్థించాడు.

" నీవు యజ్ఞ దీక్ష తీసుకోవడానికి అర్హుడవు కాదు. ముందు శుశ్రూష చేయి. నీకు ఉపదేశం చేసిన ఉపాధ్యాయుడికి దోషం కలుగుతుంది. గ్రామాన్ని విడిచి పెట్టవలసి వస్తుంది. " అని ఆ ఆశ్రమ కులపతి ఉపదేశించి పంపించేసాడు.

ధ్రుఢమతి ఆశ్రమానికి దూరంగా మరొక ఆశ్రమం నిర్మించుకున్నాడు.దేవాలయాన్ని నిర్మించుకున్నాడు. పూలతోటపెంచాడు. చెరువు తవ్వించాడు. తపస్సు ప్రారంభించాడు. కంద మూలాలు తింటూ, ఉపవాసాలు చేస్తూ, అతిధులను పూజిస్తూ, ఉన్నాడు.

ఈవిధంగా అతనికి చాల రోజులు గడిచి పోయాయి. ఒక రోజున అతని ఆశ్రమానికి గర్గ వంశానికి చెందిన బ్రాహ్మణుడు ఒకడు వచ్చాడు. ఆ బ్రాహ్మణుడుకి అతిధి సత్కారాలు చేసి, పుణ్య కధలను వింటూ , స్నేహంగా ఉండేవాడు. వారిద్దరి మధ్య స్నేహం బాగా ఏర్పడింది.కొంతకాలం తరువాత ఆ శూద్రుడు తనకు హవ్య, కవ్యాల విధానం, దేవ కార్యాలు చేయడానికి మంత్రాలు , మహాలయవిధి, అష్టకా శ్రాద్ధం , వీటి మంత్రాలన్ని నేర్పమని శూద్రుడు బ్రాహ్మణుని అడిగాడు. ఆ బ్రాహ్మణుడు శూద్రునికి అన్ని మంత్రాలు నేర్పాడు. శూద్రునిచేత పిత్రుకార్యాలు చేయించాడు.బ్రాహ్మణసమాజం ఆ బ్రాహ్మణుని వెలివేసింది. చాలకాలం ఆ శూద్రునిచే పోషింపబడి, బ్రాహ్మణుడు మరణించాడు.

యమభటులు నరకం తీసుకుపోయారు. కోటి సంవత్సరాలు నరకం అనుభవించి, తిరిగి కుక్కగా, గాడిదగా, అడవిపందిగా, శూద్రునిగా జన్మించి, వైశ్య, క్షత్రియ జన్మలుఎత్తి, చివరకు బ్రాహ్మణుడుగా జన్మించాడు. ఒకరోజున తండ్రితో కలిసి అడవిలో వెడుతున్నాడు. అక్కడ అ బ్రాహ్మణ బాలుని బ్రహ్మ రాక్షసి పట్టుకొంది. ఆనాటినుండి వైదిక కర్మలు విడిచి పెట్టి, " కాల్చు,కాల్చు" అని అరుస్తూ తిరగడం ప్రారంభించాడు. తండ్రి చాల బాధపడి ,అగస్త్యుని దగ్గరకు తీసుకు వెళ్ళాడు. కుమారుడి చేష్టలు అన్ని చెప్పి, రక్షించమని ప్రార్థించాడు.

అగస్త్యుడు చాలసేపు ఆలోచించి," ఈ పిల్లవాడు గత జన్మలో సుమతి అను బ్రాహ్మణుడు. అతడు తన విద్యలను శూద్రునికి బోధించాడు. ఆ పాపంవలన అనేక జన్మలు ఎత్తి, కర్మ శేషం వలన నీ కుమారుడుగా జన్మించాడు. యముని ప్రేరణతో నేడు బ్రహ్మరాక్షసిచే పట్టుబడ్డాడు. నివారణోపాయం చెబుతాను శ్రద్ధగా విను. గంధ మాదన పర్వతం మీద పాపవినాశ తీర్థం ఉంది. ఆతీర్థంలో నీ కుమారుడినిచే స్నానం చేయించు. వెంటనే బ్రహ్మ రాక్షసి నీ కుమారుని విడిచి పెడుతుంది" అని చెప్పాడు.

ఆ బ్రాహ్మణుడు అగస్త్యుని దగ్గర అనుమతి తీసుకొని గంధ మాదన పర్వతం మీదకు వెళ్ళాడు.పాపవినాశ తీర్థంలో మూడు రోజులు కుమారుని స్నానం చేయించాడు. బ్రాహ్మణ బాలుడు బ్రహ్మ రాక్షసినుండి విముక్తి పొంది, సుందర రూపుడుగా మారిపోయాడు. తండ్రికూడా అక్కడ స్నానం చేయడం వలన ముక్తిని పొందాడు. బ్రాహ్మణ బాలుడు సర్వ సుఖాలు అనుభవించి, చివరకు ముక్తిని పొందాడు.

ఆ శూద్రుడు అనేక జన్మలు ఎత్తి, చివరకు గెద్దగా జన్మించి ఒకరోజున పాపవినాశన తీర్థంలో నీళ్ళు త్రాగడానికి వచ్చాడు. నీరుత్రాగి, శరీరాన్ని తడుపు కొన్నాడు . వెంటనే దివ్య రూపాన్ని పొంది , దివ్య విమానం మీద స్వర్గానికి వెళ్ళిపోయాడు. ఈ పాప వినాశన తీర్థం మోక్షాన్ని, ప్రాయశ్చిత్తాన్ని ఇస్తుంది . త్రిమూర్తులు ఈ తీర్థాన్ని సేవిస్తూ ఉంటారు. పాపాలు నాశనం చేసే తీర్థం కనుక ఈ తీర్థానికి పాప నాశన తీర్థం అని పేరు వచ్చింది. శ్రేయస్సు కోరుకొనే వారు ఈ తీర్థంలో స్నానం చేయాలి.

స్కాందపురాణంలోని బ్రహ్మ ఖండంలోని సేతు మాహాత్మ్యంలో " పాప నాశన తీర్థ మాహాత్మ్యం" అను పదవ అధ్యాయం సమాప్తం.

# పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు



## మూడవది `మహాకాళేశ్వర లింగం,ఉజ్జయిని

డా॥కె.రామానందం

ప్రాచీన కాలంలో అవంతికా నామంతో ప్రసిద్ధి చెందిన నేటి ఉజ్జయిని సప్త మోక్ష నగరాలలో ఒకటి.ఆ సప్త నగరాలలో మిగిలిన ఆరు నగరాలు. అయోధ్య, కాశి, మథుర, మాయ (నేటి హరిద్వార్) ద్వారక, కంచి. ప్రాచీన కాలంలో రాజకీయ, ఆర్థిక, సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన అవంతిక. ఈనాటికీ ఉజ్జయినీ నామంతో మహాకాళేశ్వర జ్యోతిర్లింగ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నది.

అవంతికాయాం విహితావతారం ముక్తి ప్రదానాయ చ సజ్జనానామ్।
అకాల మృత్యోః పరిరక్షణార్థం వందే మహాకాల సురేశమ్॥

అవంతి (ఉజ్జయిని) నగరంలో అవతరించినవాడు. సజ్జనులకు ముక్తి ప్రసాదించువాడు. దేవతలకు ఈశ్వరుడు అయిన మహాకాలుడు అనే పేరు గల పరమేశ్వరుని అకాల మృత్యువు నుంచి రక్షించమని నమస్కరిస్తున్నాను.

- స్కాందపురాణం ప్రకారం ఈ పట్టణానికి వివిధ కల్పాలతో వివిధమైన పేర్లు ఉన్నాయి. అవి: కనక, శృంగ, కుశస్థలి,




పద్మావతి, కుముద్వతి, విశాల అనేవి. అశోకుని తండ్రి బింబుసారుని రాజ్యానికి అవంతిక రాజధాని ` ఉజ్జయినికి చెందిన ఒక వడ్డీ వ్యాపారి కుమార్తెను వివాహమాడెను. కాబట్టి ఉజ్జయినీ అశోకుని అత్తవారి ఇల్లు.

` గుప్త రాజులలో ప్రముఖుడైన రెండవ చంద్రగుప్తుడు (క్రీ.శ 380`414) తన రాజధానిని పాటలీపుత్రం (నేటి పాట్నా) నుంచి అవంతికకు మార్చాడు.

` అవంతికా నగర వైభవాన్ని కాళిదాసు వర్ణించాడు.

` ఈ క్షేత్రం మహమ్మదీయ రాజులకాలంలో దండయాత్రకు గురైంది.

` స్కాందపురాణ ప్రకారం ఉజ్జ-

యినీ అంటే 'విజేత' అని అర్థం. ఇక్కడ శివుడు త్రిపురాసురునిపై విజయం సాధించాడు.

` ఉజ్జయినీ అంటే జైనమతానికి పుట్టినిల్లు అని అర్థం. ఆదిశంకరులు ప్రభావం వల్ల సుధన్వుడనే రాజు జైన మతాన్ని వదిలి, తిరిగి హిందూ మతాన్ని స్వీకరించాడు.



` కాళిదాసు, భర్తృహరి, వరాహమిహిరుడు ఉజ్జయినీ వాసులే. కవీశ్వరులకు కాణాచిగా, విద్య, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక కేంద్రంగా, జ్యోతిర్లింగ పుణ్యక్షేత్రంగా ఉజ్జయిని కీర్తి భారతదేశమంతటా వ్యాపించింది.

**జ్యోతిర్లింగ ఎలా ఉద్భవించింది?**

పూర్వం ఉజ్జయినీలో వేద ప్రియుడనే సద్బ్రాహ్మణుడు ఉండేవాడు. వేద పండితుడిగా, వేద క్రతువులాచరించే బ్రాహ్మణుడిగా అతనికి మంచి పేరు ఉండేది. ఆ బ్రాహ్మణుడికి నలుగురు కుమారులు. వారు దేవ ప్రియుడు, ప్రియమేధుడు, సుకృతుడు, సువ్రతుడు. తండ్రిలా కుమారులు కూడా నిత్యం వేదపారాయణ చేసి అతిథి, అభ్యాగతులను ఆదరిస్తూ పవిత్ర జీవనం గడిపేవారు. వేద ప్రియుని పట్ల, అతని కుమారులపట్ల ప్రజలందరికి భక్తి గౌరవాలుండేవి. ఉజ్జయినీ పరిసర ప్రాంతంలో రత్నమాల అనే పర్వతం ఉంది. ఆ పర్వతంలో దూషణుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతడు బ్రహ్మదేవుని అనుగ్రహంతో వరాలు పొంది అహంకార, గర్వాలతో ఆ పర్వత పరిసర ప్రాంతంలో ఉన్న వారందరినీ పీడిరచేవాడు. ఒకరోజు ఆ రాక్షసుడు ఉజ్జయినీలోని వేదప్రియుని ఇంటిలోకి ప్రవేశించి అక్కడ జరుగుతున్న పూజా కార్యక్రమాలన్నింటినీ భగ్నం చేసి వేదప్రియుని చంపడానికి సిద్ధమయ్యాడు. రాక్షసులు ఉజ్జయినీ నగరంలో ప్రవేశించినట్లు తెలియగానే ఆ బ్రాహ్మణుడు పార్థివ లింగాన్ని తయారుచేసి, భక్తిశ్రద్ధలతో శివారాధన ప్రారంభించాడు. రాక్షసుడు శివారాధనలో ఉన్న వేదప్రియుని చంపడానికి కత్తి ఎత్తాడు. వెంటనే పరమేశ్వరుడు వేదప్రియుని పూజిస్తున్న పార్థివ లింగం నుంచి ఉద్భవించి, త్రిశూలంతో దూషణుని హతమార్చాడు. అంతట వేదప్రియుడు, పరమేశ్వరుని స్తుతించగా శివుడు అతని భక్తికి మెచ్చి ఆ బ్రాహ్మణుని వరం కోరుకోమన్నాడు. అప్పుడు ఆ బ్రాహ్మణుడు పరమేశ్వరా! నీ కృపాకటాక్షం వల్ల జీవించి ఉన్నాను. తమరు ఇక్కడే ఉండి ప్రజలందరినీ అకాల మృత్యు బారి నుండి

రక్షించండి అని వరం కోరాడు. అందుకు పరమేశ్వరుడు అంగీకరించి వేదప్రియుని ఇంట జ్యోతిర్లింగంలో వెలిశాడు. భీకర రూపం ధరించి రాక్షసుని సంహరించినందు వల్ల శివునికి మహాకాళేశ్వరుడనే పేరు వచ్చింది. వేదప్రియుని గృహమే తరువాత దేవాలయంగా నిర్మితమయింది.



మరో కథ: మహాకాళేశ్వర జ్యోతిర్లింగ ఉద్భవం గురించి ఇంకొక కథ కూడా ప్రచారంలో ఉంది. పూర్వం చంద్రసేనుడనే రాజు ఉజ్జయినినీ పరిపాలించేవాడు. అతడు శివ భక్తుడు. అతని శివభక్తికి మెచ్చి, ఉజ్జయినీకి విచ్చేసిన మణిభద్రుడనే శివయోగి, చంద్రసేనుడికి ఒక మరకత లింగాన్ని బహుకరించాడు. ఆ లింగం గొప్ప శక్తి కలది. దాని కాంతి కిరణాలు సోకినవన్నీ బంగారంగా మారుతుండేవి. ఈ మరకతలింగ ప్రభావం వల్ల చంద్రసేనుడు, కుబేరునితో సమానమయ్యాడు. అతని సంపదను చూసి పొరుగురాజులకు ఈర్ష్య కలిగింది. వారందరూ కలిసి చంద్రశేఖరుని ఓడిరచి, ఆ మరకత లింగాన్ని తమ వశం చేసుకోవడానికి వ్యూహరచన చేశారు. ఉజ్జయినీ పై వారు దండెత్తగానే, చంద్రసేనుడు శివుని శరణు వేడాడు. శివారాధనలో నిమగ్నుడై, తనను శత్రువు బారి నుండి రక్షించమని వేడుకున్నాడు. ఆ సమయంలో ఒక యాదవ ఇల్లాలు, తన ఐదు సంవత్సరముల కుమారునితో ఉజ్జయినిని సందర్శించి, అక్కడ రాజు నిర్వహిస్తున్న శివ యజ్ఞాన్ని తిలకించింది. ఆ బాలుడు శివపూజ చూసి ముగ్ధుడై, తమ ఇంటికి వెళ్ళిన తర్వాత ఒక గుండ్రని రాయిని శివలింగంగా భావించి ఆకులు, పూలు తదితర పూజాద్రవ్యాలతో శివపూజ ప్రారంభించాడు. అతడు శివ పూజలో నిమగ్నమై ఉండగా ఆ బాలుని తల్లి, అన్నం తినడానికి అతణ్ణి ధ్యానం నుంచి లేపడానికి ప్రయత్నించింది. ఎన్నిసార్లు పిలిచినా కుమారుడు ధ్యానం నుంచి లేవలేదు. దాంతో తల్లి పూజా సామానంతటినీ చిందరవందర చేసి, ఆ బాలుని ధ్యానానికి భంగం కలిగించింది. అది గమనించి ఆ బాలుడు ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లాడు. కొంతసేపయిన తర్వాత అతడు నెమ్మదిగా కళ్ళు తెరిచి చూడగా, ఎదురుగా మహాకాళేశ్వరుడు గోపురాలతో, ప్రాకారంతో ఒక పెద్ద దేవాలయం కనిపించింది. ఆ దేవాలయంలోనే మహాకాళేశ్వర జ్యోతిర్లింగం వెలసింది. ఇది చూసిన చంద్రసేనుడి శత్రువులు, చంద్రసేనుడిపై దండెత్తే ఆలోచన విరమించుకుని అతనికి మిత్రులయ్యారు.

మహాకాళేశ్వర ఆలయం: మహాకాళేశ్వర దేవాలయం విశాలమైన ప్రాంగణములో ఉంది. ఐదు అంతస్తుల నిర్మాణం, భూమి లోపలి క్రింది అంతస్తులో మహాకాళేశ్వరుడు లింగ రూపంలో అలారారుతున్నాడు. ఇచ్చట స్వామివారు దక్షిణాభి-

ముఖముగా దర్శనం ఇస్తారు. ఇది ఈ జ్యోతిర్లింగ ప్రత్యేకత. లింగం దర్శించడానికి మెట్లు దిగి వెళ్ళాలి. దేవాలయ ప్రాంగణంలోనే కోటి తీర్థమనే కోనేరు ఉంది. ఈ నీటినే స్వామి వారి అభిషేకాలకు ఉపయోగిస్తారు. భక్తులు తాము తెచ్చుకున్న పాల చెంబు, మారేడుపత్రాలు, పూలతో స్వయంగా అర్చించి లింగాన్ని తాకి తమ కోర్కెలు విన్నవించుకుంటారు. అచ్చట ఉన్న అర్చకులు భక్తుల చేత 101, 151, 251, 301 రూపాయలు తీసుకొని అభిషేకం చేయిస్తారు. వేలాది భక్తులు స్వామిని దర్శించి పునీతులు అవుతారు. రోజూ ఆలయ పూజారులు జ్యోతిర్లింగానికి పంచామృతాలతో స్నానం చేయించిన తర్వాత పత్రం, పుష్పాలతో మనోహరంగా అలంకరిస్తారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఐదు సార్లు ముఖ్యమైన హారతి పూజలు జరుగుతాయి. సాధారణంగా దేవునికి ఒకసారి సమర్పించిన పూలు, పత్రాలు మరునాటికి నిర్మాల్యమవుతాయి. కానీ ఈ నియమం జ్యోతిర్లింగాలకు వర్తించదు. ఒకసారి దేవునికి అర్పించినది కూడా మళ్లీ అర్పిస్తారు.

చితా భస్మాభిషేకం: ఇక్కడ జ్యోతిర్లింగ పూజలు ప్రతిరోజు చితాభస్మ అభిషేకంతోనే ప్రారంభమవుతాయి. తెల్లవారుజామున 4:30 గం॥లకు ప్రారంభమయ్యే ఈ అభిషేకాన్ని తిలకించుటకు జ్యోతిర్లింగం ఎదురుగా ఉన్న మెట్ల వరసలపై భక్తులు కూర్చుంటారు. కొంతమంది భక్తులను ద్వారా పాస్‌ల ద్వారా, మరికొందరి క్యూలో ఉన్న వారిని 4:00`4:30 గ॥ల మధ్య దేవాలయంలోకి అనుమతిస్తారు. ప్రస్తుతం చితాభస్మాన్ని కాక విభూదితోనే చేస్తున్నారు. సుమారు 90 నిముషాల పాటు ఈ వేడుకను తిలకించవచ్చు. ఇటువంటి ప్రత్యేక అభిషేకం ఇంకే జ్యోతిర్లింగ క్షేత్రంలోనూ లేదు. ఇట్టి భస్మాభిషేకాన్ని చూసి ఆనందించడం ఒక దివ్యానుభూతి. ఆ సమయంలో అక్కడ ఉన్న అందరి మనస్సులు మహాకాళేశ్వర జ్యోతిర్లింగంపైనే ఉంటాయి. మహాకాళేశ్వరుని స్మరించినా, దర్శించినా, ధ్యానించినా, సర్వారిష్టాలు, ఉపద్రవాలు, గండాలు, దారిద్య, దుఃఖ భయాలు తొలగిపోయి, జీవితం సుఖమయమవుతుంది. ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయంలో అనేక ఉపాలయాలు అనగా గణపతి, హనుమాన్, నవగ్రహాలు మొదలగు దేవతామూర్తులను వీక్షించగలం. ఈ ఆలయం పైఅంతస్తులు ఓంకారేశ్వర మందిరం ఉంది. ఇచ్చట పైఅంతస్తులో ఉన్న నాగచంద్రేశ్వర దేవాలయం ఉన్నది. నాగ పంచమి రోజునే ఈ ఆలయాన్ని తెరుస్తారు.

దర్శనీయ స్థలాలు: ఉజ్జయినీ పట్టణంలో అనేక దేవాలయాలు, స్థలాలు చాలా ఉన్నాయి. ఆటోలో కాని, బస్సులో కాని వీటిని 5 లేక 6 గంటల్లో చూడవచ్చును.

1.మహాకాళీ ఆలయం: జ్యోతిర్లింగ దేవాలయం తరువాత ఇక్కడ సందర్శించవలసిన ముఖ్యమైన దేవాలయం` మహాకాళీ ఆలయం. ఈ ఆలయాన్ని ఇచ్చట నివాసితులు` మహంకాళీ, గర్‌కాళి దేవాలయమని కూడా అంటారు. దేశంలోని అష్టాదశ పీఠాలలో ఇది ఒకటి. ఈ ఆలయం ఉజ్జయినీ ఆలయానికి 5కి.మీ దూరంలో ఉన్నది. ఈ కాళికమాతాయే కాళిదాసును కటాక్షించి నిరాక్ష్యరాసుడైన వానిని గొప్పకవిగా చేసింది. ఇచ్చట దేవాలయంలో మహాలక్ష్మి, సరస్వతీమూర్తులు మహాకాళీ సరసన కానవస్తాయి. తాంత్రిక శక్తులు

పొందాలనుకునేవారు ఈ దేవాలయంలో ఇచ్చట తాంత్రిక పూజలు నిర్వహిస్తారు. ఈ దేవాలయం వెనకవైపు ఒక ప్రాచీన గణపతి దేవాలయం ఉంది.

2. హరిసిద్ధిమాత ఆలయం: మహాకాళేశ్వర దేవాలయం సమీపంలోనే హరిసిద్ధి దేవతామందిరం ఉన్నది. హరసిద్ధి దేవత ఉజ్జయిని రాజయిన విక్రమాదిత్యుని ఆరాధ్య దేవత. ఈమె అనుగ్రహం వల్లనే విక్రమాదిత్యునికి విశేషమయిన శక్తులు లభ్యమయ్యాయట. ఇక్కడ విక్రమాదిత్యుని విగ్రహం కూడా ఉంది. ఇతడే బేతాళ కథల ద్వారా (బేతాళ పంచ వింశతి) కథలలోకి ఎక్కిన 'పట్టు వదలని విక్రమార్కుడంటారు'. ఇక్కడ పర్వత అరణ్య ప్రాంతంలో నివసిస్తున్న రాక్షసులను చండీ దేవత శివుని అనుగ్రహంతో హతమార్చిందట. ఆమెను పరమేశ్వరుడు "నీవు హరసిద్ధిమాతగా ప్రసిద్ధి చెందుతావు" అని వరమిచ్చాడట. అందువల్ల ఈ దేవతను 'వరసిద్ధి మాత' అనే పేరు వచ్చింది.

3. బడా గణేశ దేవాలయం: మహాకాళేశ్వర దేవాలయం సమీపంలోనే బడా గణేశాలయం ఉంది. ఇక్కడి గణపతి విగ్రహం చాలా పెద్దది. అందంగా ఉంటుంది. అందువల్లనే బడా గణేశుడు అంటారు. ఈ మందిరాన్ని 1833లో సింధియా మహారాణి బైజాబాయి నిర్మించింది. ఇక్కడ జన్మాష్టమి వేడుకలు విశేషంగా జరుగుతాయి.

4. కాలభైరవుని మందిరం: స్కాంద పురాణం, శివ పురాణం ప్రకారం శివ పరమాత్మ కాలభైరవుని సృష్టించి బ్రహ్మగారి ఐదవతలను నరికించి వేస్తాడు. అందువల్ల అతనికి బ్రహ్మ హత్యాపాతకం అంటుకుంటుంది. అపాతక నివారణకు దేశంలోని పుణ్యక్షేత్రాలన్నిటిని సందర్శించి, కాశీకి వెడితే అక్కడ బ్రహ్మహత్యాపాతకం పోతుందనీ, ఆ తరువాత కాశీ నగరానికి రక్షకుడిగా ఉండమని శివుడు, కాలభైరవుని ఆదేశిస్తాడు. ఆ ఆజ్ఞను కాలభైరవుడు పాటిస్తాడు. మనదేశంలో మరికొన్ని చోట్ల కూడా కాలభైరవ దేవాలయాలున్నాయి. అందులో ఉజ్జయినిలోని దేవాలయం ముఖ్యమైనది. ఇచ్చట కాలభైరవుడికి భక్తులు సమర్పించిన మత్తు పానీయం (సారాయి) విగ్రహం నోటిలోకి పోస్తే, ఆ పానీయం విగ్రహం లోనికి పోతుంది. మిగిల్చిన సారా భక్తునికి ప్రసాదంగా ఇస్తారు.

5. మంగళనాథ్ దేవాలయం: ఉజ్జయినిలో చూడవలసిన ఆలయాలలో ఒకటి మంగళనాథ్ ఆలయం. మంగళనాథుడంటే కుజుడు. ఈ ఆలయం ఒక చిన్న కొండ మీద ఉంది. 84 మెట్లు ఎక్కి వెళ్ళవలసి ఉంటుంది. ఈ ఆలయం గురించి మత్స్య పురాణంలో ప్రస్తావన ఉంది. ఇక్కడ మహాభారత కాలం నుంచి ఖగోళ పరిశోధనలు జరిగేవంటారు. కుజదోషం ఉన్నవాళ్ళు ఇక్కడ పూజలు చేయించుకుంటారు. ప్రతి మంగళవారం భక్తులు ఎక్కువ సంఖ్యలో ఈ ఆలయాన్ని సందర్శిస్తారు.

6. సిద్ధివటం: ఉజ్జయినిలో సిప్రా నది ఒడ్డున సిద్ధివట్ ఉంది. వట్ అంటే మర్రి చెట్టు. ఇక్కడ శ్రాద్ధకర్మలు జరుపుకుంటారు. కార్తికేయుడు తారకాసురుడనే రాక్షసుని చంపిన తర్వాత తాను ఉపయోగించిన ఆయుధాన్ని ఇక్కడే సిప్రా నదిలోకి విసిరేశాడట. ఆ తర్వాత పార్వతీ దేవి కార్తికేయని దాహం తీర్చడానికి నీళ్ళు ఇచ్చిందంట. ఈ విషయాలు స్కాంద పురాణంలో ఉన్నాయి. ఇక్కడ పాతాలేశ్వర మహాదేవాలయం కూడా ఉంది.

7. భర్తృహరి గుహలు: సుభాషిత కవిగా ఖ్యాతి గడిరచిన భర్తృహరి ఇక్కడి వారే. ఉజ్జయినికి 7 కి.మీ దూరంలో ఉన్నాయి. భర్తృహరి విక్రమాదిత్యుని అన్న. కొంతకాలం భర్తృహరి రాజుగా రాజ్యాన్ని పరిపాలించి ఆ తరువాత వైరాగ్యంతో రాజ్యాధికారాన్ని వదులుకొని, ఈ గుహలలో అతడు తపస్సు చేశాడట. ఈ గుహలు 11వ శతాబ్ది కాలం నాటివని చరిత్రకారులు చెబుతారు.

**8. సాందీపుని ఆశ్రమం:** ఉజ్జయినికి సుమారు 8 కి.మీ దూరంలో సాందీపుని ఆశ్రమం ఉంది. ప్రాచీన కాలంలో మనదేశంలో ప్రసిద్ధి చెందిన ఆశ్రమాలలో ఇది ముఖ్యమైనది. ఇక్కడనే బలరామకృష్ణులు మరియు వారి మిత్రుడు సుధాముడు విద్యనభ్యసించారు. ఇక్కడ సాందీపముని విగ్రహం, కృష్ణ బలరామ, సుధాముల విగ్రహాలు ఉన్నాయి. కృష్ణుని జీవితానికి సంబంధించిన చిత్రపటాలతో ఇక్కడ ఒక మ్యూజియం ఏర్పాటు చేశారు. ఇక్కడ గోమతి కుండ్ ఉంది. ఇందులోని నీటినే ఆ కాలంలో ఆశ్రమవాసులు ఉపయోగించేవారట. ఆశ్రమంలో శివాలయంలో ఉన్న నంది నిలబడి శివుని దర్శిస్తున్నట్లు కానవస్తుంది. ఇది ఒక ప్రత్యేక ఆకర్షణ. సాధారణంగా శివాలయాలలో మనం చూసే నంది కూర్చున్నే నంది. ఈ ఆశ్రమంలో పేదల పిల్లలు, రాజుల పిల్లలు కలిసిమెలిసి విద్యనభ్యసించేవారు. దీనికి తార్కాణం బలరామకృష్ణులు మరియు సాందీపుడు.

9. గోపాల మందిరం: ఈ ఆలయంలో ద్వారకాదీసుడు కొలువున్నాడు. మూలవిరాట్టు కృష్ణ స్వామి విగ్రహం, గర్భాలయ తలుపులు అన్నియూ వెండితో తయారయినవి. 1883 సం॥లో సింధియా మహారాణి భైజాబాయి ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. జన్మాష్టమి వేడుకలు ఇక్కడ అంగరంగ వైభవంగా జరుపుతారు.

10. త్రివేణి సంగమం: ఉజ్జయినిలో సిప్రా నది, కన్ నది, సరస్వతీ నదులు సంగమం జరుగును. ఇక్కడ జరిగే త్రివేణి సంగమ కుంభమేళా సమయములో లక్షలాది భక్తులు పవిత్ర స్నానాలు చేస్తారు. సమీపంలో సత్య సాయిబాబా సంస్థ వారు, ఒక పెద్ద శివాలయాన్ని నిర్మించారు.

11. జంతర్ మంతర్: ఇది ఒక ఖగోళ శాస్త్ర పరిశోధనాశాల. క్రీ॥శ 1730లో రాజా జైసింహ్‌చే నిర్మించబడినది. ఈ నక్షత్రశాల చక్కగా నిర్వహించబడుతుంది. సూర్య,-చంద్ర గ్రహణాలు సంభవించే రోజు వారి సమయాన్ని ఇక్కడ సరిగ్గా తెలుసుకోవచ్చు.

12. రామాలయం: రామాలయం, చార్‌థామ్, ప్రశాంతిథామ్ ఆలయాలు దగ్గర దగ్గరగా ఉంటాయి. ప్రశాంతి థామ్‌లో శ్రీ-షిర్డిసాయి బాబా వారిని దర్శించుకోవచ్చును. ఇక్కడనే శివరామ, వెంకటేశ్వర, హనుమాన్ విగ్రహాలను దర్శించవచ్చు.

ఉజ్జయినీ చేరే మార్గం: ఉజ్జయినీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నది. ఆ రాష్ట్ర రాజధాని భోపాల్ నుండి ఉజ్జయిని 188 కి.మీ దూరంలో ఇండోర్ నుంచి ఉజ్జయిని 55 కి.మీ. ఆంధ్రులు ఉజ్జయినికి వెళ్ళడానికి భోపాల్ వరకు వెళ్లి అక్కడ నుంచి రైలు లేదా బస్సులో ఉజ్జయినీ చేరవచ్చు. ఉజ్జయినీ రైల్వే స్టేషన్ సమీపంలోని మంచి లాడ్జిలు ఉన్నాయి. రైల్వే స్టేషన్ నుండి మహా కాళేశ్వరాలయం 5 కి.మీ దూరంలో ఉన్నది. గుడి దగ్గరలో చాలా గెస్ట్ హౌస్‌లు ఉన్నాయి.

తులా రాశి వారికి పూజా లింగం మహాకాళేశ్వర లింగం. ఈ రాశికి శుక్రుడు అధిపతి. మహాకాళేశ్వర దర్శనం శుక్రవారపు సూర్యోదయ

(38 వ పేజీ చూడండి)

# సంభాషణ సంస్కృతం



దుర్గాప్రసాదరావు

## సంభాషణ సంస్కృతం -11

**Unit-1** एव = **మాత్రమే only, exactly,**

**కొన్ని ఉదాహరణలు :**

.

अहं क्षीरम् एव पिबामि काफीं न पिबामि = **నేను పాలు మాత్రమే త్రాగుతాను కాఫీ త్రాగను . I drink milk only I don't drink coffee.**

सः एव गच्छति सा न गच्छति= **అతడు మాత్రమే వెళ్ళును/చున్నాడు ఆమె వెళ్ళదు/వెళ్ళుటలేదు . He alone is going she is not going.**

धर्मः एव रक्षति न अन्यः = **ధర్మమే రక్షించును వేరేది రక్షించదు. Dharma alone protects nothing else.**

इदं पुस्तकं गोविन्दस्य एव न अन्यस्य = **ఈ పుస్తకం గోవిందునిదే మరెవరిదీ కాదు . This book belongs to Govinda only but not to anybody else**

मम लेखनी गृहे एव अस्ति अन्यत्र नास्ति= **My pen is in my house only nowhere else.**

भवान् ग्रन्थालये एव तिष्ठतु अन्यत्र मा गच्छतु = **మీరు లైబ్రేరి లోనే ఉండండి ఇంక ఎక్కడికి వెళ్ళవద్దు . You stay in the library only do not go anywhere**

दोषः मम एव न भवतः = **తప్పు నాదే మీది కాదు The fault is mine not yours.**

**Unit-2.** इति **అని This much / thus /end / conclusion**

**Note:- మనం ఇతరుల మాటలను, వాక్యాలను , సిద్ధాంతాలను వివరిస్తున్నప్పుడు ఈ పదం వాడతాము . The word** इति **is normally used when the actual words of a speaker are quoted.**

**Some examples:**

" सत्यमेव जयते " इति वेदः वदति || **"సత్యమే జయించును" అని వేదము పలుకు చున్నది .**

“ भवान् श्रद्धया पठतु ” इति अध्यापक: उक्तवान् “నీవు శ్రద్ధగా చదువుము” అని మా టీచరు గారు అన్నారు .||

“योगक्षेमं वहाम्यहम् ” इति श्रीकृष्ण: उक्तवान् ‘యోగక్షేమం వహామ్యహం’ అని కృష్ణుడు పలికెను .||

“Freedom is my birth right” इति बालगङ्गाधरतिलक् महोदय: उक्तवान् స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని బాలగంగాధర తిలక్ చాటుకొనెను .

“ Do or die” इति महात्मा गान्धी महोदय: घोषितवान् || ‘సాధించండి లేదా చావండి” అని గాంధి మహాత్ముడు ఘోషించెను.

“ अद्य भोजनं माऽस्तु ” इति वैद्य: उक्तवान् “ఈ రోజు భోజనం చేయవద్దు” అని వైద్యుడు చెప్పెను .

“ अहं क्षीरम् एव पिबामि ” इत्यहमुक्तवान् || “ నేను పాలు మాత్రమే త్రాగుదును” అని నేను అన్నాను .

“ वैद्यो नारायणो हरि: ” इति भवान् यद्वदति तत्सत्यमेव “వైద్యో నారాయణో హరి:” అని నువ్వు చెప్పిన మాట సత్యమే .

**Unit-3** अस्मि = **I am**

**Some examples:**

अहं अध्यापक: अस्मि = నేను ఉపాధ్యాయుడను **I am a teacher**

अहं गायक: अस्मि = నేను గాయకుడను **I am a singer**

अहं नर्तकी अस्मि = నేను నర్తకిని **I am a dancer**

अहं वित्तकोशे अधिकारी अस्मि = నేను బ్యాంకు మేనేజరును **I am a bank officer.**

अहं देशभक्त: अस्मि = నేను దేశభక్తుడను **I am a patriot**

**Unit-4** यदि---तर्हि = **If ... Then, whether, provided etc**

కొన్ని ఉదాహరణలు

यदि बुभुक्षा अस्ति तर्हि अन्नं खादतु = ఆకలి ఉన్నచో అన్నం తినుము . **If you are hungry then you eat food.**

यदि समय: अस्ति तर्हि मम गृहं आगच्छतु= సమయం ఉన్నచో మా ఇంటికి రమ్ము **If you have time then come to my house.**

यदि पुस्तकस्य मूल्यं स्वल्पम् अस्ति तर्हि क्रेष्यामि = పుస్తకం వెల తక్కువగా ఉన్నచో నేను కొంటాను. **If the price of the book is low then I shall purchase**

यदि धनं नास्ति तर्हि अन्नं ददातु = డబ్బు లేనిచో అన్నం పెట్టుము **If you don't have money then give me food.**

**Unit – 5** यथा —तथा ఏవిధంగానో – ఆవిధంగా

यथा **(In the manner which ) —**तथा **(In a suitable way) according to; in any way; in what ever manner; however; according as; to what ever extent**

కొన్ని ఉదాహరణలు

यथा राजा तथा प्रजा: = రాజు ఏవిధంగా ఉంటాడో ప్రజలు కూడ అదే విధంగా ఉంటారు . **The people are like the king.**

राजकीयनायक: यथा वदति तथा न करोति = రాజకీయనాయకుడు ఏ విధంగా చెబుతాడో ఆ విధంగా చెయ్యడు. **A politician does not act as he speaks or promises.**

यथा दीप: तथा प्रकाश: = దీపాన్ని బట్టి వెలుతురు ఉంటుంది . **The light is according to the lamp.**

मम मित्रं यथा मधुरं गायति तथा अहं न गायामि = నా మిత్రుడు ఎంత మధురంగా పాడునో అంత మధురంగా నేను పాడలేను . **I can not sing as sweetly as my friend sings.**

स: यथा मातृभाषां वेगेन वदति तथा एव अन्यभाषामपि वदति = అతడు మాతృభాష ఎంత వేగంగా మాట్లాడునో మిగిలిన భాషలు కూడ అండ వేగంగానే మాట్లాడతాడు . **He speaks other-tongue also fluently as he speaks fluently his mother-tongue.**

**SANSKRIT SLOKA-11**

**కంఠస్థం చెయ్యండి**

श्वा यदि दंशति मनुजान् न ते जना: तं प्रतिदशन्ति
यद्याक्रोशति नीच: सज्जन: तं न वदति किञ्चित्

**If a dog bites human beings, they will not in turn bite the dog. Similarly, if a man of low profile cried at a good person, the good person will never speak any thing against him in retaliation.**

శ్వా యది దంశతి మనుజాన్ న తే జనా: తం ప్రతిదశంతి
యద్యాక్రోశతి నీచ: సజ్జన: తం న వదతి కించిత్
కుక్క ఒకవేళ మనుషులను కరిస్తే వాళ్ళు తిరిగి కుక్కను కరవరు. దుష్టులు ఒకవేళ సజ్జనులను నిందిస్తే సజ్జనులు అతనినేమి అనరు .

# ఆదిశంకరుల జయంతి సందర్భంగా.. వారి స్మరణలో....

"శ్రుతి స్మృతి పురాణానా మాలయం కరుణాలయం, నమామి భగవత్పాద శంకరం లోక శంకరమ్" అంటూ శంకరులకు నమస్కరిస్తూ...

దాదాపు 2500 సంవత్సరాల కన్నా ముందుగా కేరళలో తిరువాన్కూరు మండలంలో కాలడి గ్రామంలో శ్రీ శివగురువు- ఆర్యాంబ దంపతులకు విభవనామ సంవత్సరంలో వైశాఖ శుద్ధపంచమి నాడు జన్మించిన శంకరులు తనకు ఒకసంవత్సరం నిండక ముందే చక్కగా మాట్లాడడం, రెండవ సంవత్సరం నుండి చదవడం వ్రాయడం నేర్చుకున్నాడు. ఇలా చిన్ననాటినుండే అసాధారణ ప్రతిభను కనబరచిన శంకరులకు మూడవ సంవత్సరంలో తండ్రి గతించాడు.. 5 వ సంవత్సరంలో ఉపనయనం జరగగా 8 వ సంవత్సరంలో తల్లి అనుమతితో అమరకాంతం అనే గుహలో ఉన్న గోవింద భగవత్పాదులను దర్శించి వారిని ప్రార్థించి వారి అనుగ్రహంతో సన్యాసం స్వీకరించాడు. గోవింద భగవత్పాదులు శ్రీ శుకుని శిష్యులైన గౌడపాదుల శిష్యులు.

శంకరులు తనలో చైతన్య ప్రభను వెలిగింప చేసిన గోవింద భగవత్పాదాచార్యుల ఆదేశానుసారంగా మొదటగా విష్ణు సహస్రనామాలకు భాష్యం వ్రాసారు. శివజటాజూటం నుండి ప్రవహించిన గంగాప్రవాహంగా సాగిన శివానందలహరిని, ఆదిశక్తి స్వరూపస్వభావాలను ప్రత్యక్షం చేసిన సౌందర్యలహరిని ప్రకటించారు. వారు వెలువరించిన ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలు జిజ్ఞాసువుల పిపాసను తీర్చాయి. పద్మపాదులు, హస్తామలకులు, తోటకాచార్యులు తదుపరి కాలంలో శిష్యులుగా చేరి వారు ప్రతిపాదించిన అద్వైతాన్ని విస్తరించడంలో కృషి చేసారు.

అయితే ఇలాంటి యుగకర్తయైన మహనీయుని జయంతిని ఉత్సవంగా నిర్వహించుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటి? అంటే.. వారు సమాజానికి ఏం చెప్పారు.. వారి నడత, నడక ఎలాంటిది.. దాని వల్ల మనం ఏం నేర్చుకుంటామో అవగాహన చేసుకుంటే, వారి బోధలను ఆదర్శప్రాయంగా తీసుకొని జీవితాలకు అన్వయించుకుంటే మన జీవితాలను సరిదిద్దుకునే అవకాశం ఉన్నది.

ఆదిశంకరుల అవతరణ నాటికి కాపాలికులు ప్రబలి నరబలులు ఇచ్చే సంస్కృతి పెరిగిపోయింది. నాస్తికుల ప్రాబల్యం పెరిగి భగవంతుని ఉనికిని ప్రశ్నించడం, వేద ప్రామాణ్యాన్ని నిరసించడం ఆరంభమయింది. మౌలిక స్వభావానికి, లక్షణానికి దూరమైన వివిధ మతాలు విశృతరూపాన్ని ధరించి, అస్తవ్యస్తంగా మారి, ఒకరినొకరు ద్వేషించడమే కాక భౌతిక దాడులను చేసుకోవడం.. ఎక్కువయింది. ప్రజల జీవితాలు భయానకమయ్యాయి. వేదబోధిత కర్మకాండకు విపరీత భాష్యాలు చెపుతూ, కర్మమార్గమే గొప్పదనే భావనలో, తప్పుడు మార్గంలో నడుస్తూ.. మతాచార్యులు సమాజాన్ని అయోమయ స్థితికి తీసుకువచ్చారు. దానితో సామాజిక విలువలు తగ్గిపోవడం వల్ల సామాజిక క్రాంతిని నిం-

పాల్సిన ఆవశ్యకతను గుర్తించిన శంకరులు అవి సృష్టించిన అల్లకల్లోలను ఖండిస్తూ, సిద్ధాంతాలన్నింటినీ సమన్వయ పరుస్తూ అద్వైత మతమును స్థాపించి, ఉపనిషత్తుల అంతరంగాన్ని ఆవిష్కరించారు. కర్మ మార్గాన్ని జ్ఞాన మార్గంలో లయంచేసుకునేందుకు అవసరమైన విధానాన్ని చూపుతూ.. కర్మ మార్గాన్ని జ్ఞానమార్గాన్నీ సమన్వయం చేసారు. నిజానికి కర్మయొక్క సార్ధకత జ్ఞానంలో లయమైనప్పుడే కలుగుతుంది. అందుకే శంకరులను జ్ఞానామృత గంగా స్వరూపంగా చెపుతారు. భారతీయ సమాజం అసంఘటితమై, వేదబాహ్య కర్మలకు దగ్గరైన సందర్భంలో.. చైతన్య జ్ఞానాన్నీ, యోగ శాస్త్రాన్నీ, భక్తి కర్మ జ్ఞాన ధ్యాన ధారలను అన్నింటినీ సమన్వయ పరుస్తూ దేశాటన చేసారు, శంకరులు.

దీనికి ఒక ఉదాహరణ చెప్పుకుంటే... శంకరుల దేశాటన సమయంలో .. కుమారిల భట్టు అనే పండితుడిని కలిసాడు. అప్పటికి, బౌద్ధ గురువుల వద్ద బౌద్ధ సిద్ధాంతాలను నేర్చుకున్న కుమారిలభట్టు.. తన గురువులనే వాదనలో ఓడించి తద్వారా తనకు పాపం చుట్టుకున్నదని విశ్వసిస్తూ దానిని సరిచేసుకునేందుకు "పశ్చాత్తాపం, ప్రాయశ్చిత్తం, ప్రాయోపవేశం, ప్రాణత్యాగ"మనే నాలుగు సోపానాలలో ప్రాయోపవేశం ద్వారా ప్రాణత్యాగం చేసాడు. అంధవిశ్వాసం ఆనాటి సమాజంలో ఎంతగా పాతుకుపోయిందో తెలిపే సంఘటన ఇది.

ఆదిశంకరులు భౌతికంగా జీవించినది 32 సంవత్సరాలే అయినా అతడు సౌందర్యలహరి రూపంలో ఈ జగత్తులో చిరంజీవిగా ఉన్నాడని పెద్దలు చెపుతారు. అతడు జీవించిన కాలం కొద్దికాలమే అయినా ఆతడు సృజించిన సాహిత్యం మాత్రం అపారం. 24 భాష్యాలు, 57 ప్రకరణ గ్రంథాలు, 72 స్తోత్రాలు కలిపి 153 రచనలు చేయడం ఆయనకు మాత్రమే చెల్లింది. శంకరులు ఏది చెప్పినా ఏది వ్రాసినా అన్నింటిలోనూ.. ఆత్మ తత్త్వమే ప్రధాన భూమికను పోషిస్తుంది. ఆత్మ సాక్షాత్కారానికి అవసరమైన సాధన ఎలా ఉండాలో చెప్పారు.. సులువుగా అవగాహన చేసుకునే విధంగా తాత్వికాంశాలను బోధించారు. తత్త్వజ్ఞానం, ఆత్మజ్ఞానం రెంటినీ చెపుతూ.. తత్త్వజ్ఞానం వల్ల ఆత్మజ్ఞానం కలుగుతుందని, తద్వారా ఆత్మ సాక్షాత్కారం కలుగుతుందనేది వారి బోధల సారాంశంగా పెద్దలు చెపుతారు. జ్ఞానం రెండు విధాలుగా కలుగుతుంది. ఒకటి పరోక్షం కాగా రెండవది అపరోక్షం. పరోక్షం అంటే.. గురువు ముఖతః విని తెలుసుకునేది.. కాగా అపరోక్షం అంటే.. మననం, నిధిధ్యాసల వల్ల కలిగేది. పరోక్షజ్ఞానం పరిమితమైనది కాగా అపరోక్ష జ్ఞానం అపరిమితమైనది.

నాలుగు వేదాలలో చెప్పబడిన నాలుగు మహావాక్యాలను తీసుకొని వాటిని తన అద్వైత సిద్ధాంతానికి ప్రాతిపదికగా చేసుకున్నారు, శంకరులు. "ప్రజ్ఞానం బ్రహ్మ" (శుద్ధ చైతన్యమే బ్రహ్మము) అనే మహావాక్యాన్ని "ఋగ్వేదం" నుండి, "అహం బ్రహ్మోస్మి" (నేనే బ్రహ్మమును అయి ఉన్నాను) అనే మహావాక్యాన్ని "యజుర్వేదం" నుండి, "తత్త్వమసి" (అదే నీవు అయి ఉన్నావు) అనే మహావాక్యాన్ని "సామవేదం" నుండి, "అయమాత్మా బ్రహ్మ" (ఆత్మయే బ్రహ్మము) అనే మహావాక్యాన్ని అథర్వణ వేదం నుండి గ్రహించి వానిని అద్వైత సిద్ధాంతానికి అన్వయించారు, శంకరులు. ప్రజ్ఞానం బ్రహ్మ అనేది లక్షణం అన్నారు. తత్త్వమసి అనేది ఉపదేశం

అంటూ చెప్పారు. అయమాత్మా బ్రహ్మ అనేది అనుసంధానంగా చెప్పారు. అహం బ్రహ్మోస్మి అనేది అనుభవంగా చెప్పారు. ఇలా తమ అద్వైత సిద్ధాంతాన్ని తార్కికంగా సమన్వయం చేస్తూ... వివిధ మతాలలోని మౌఢ్యాన్ని ఖండిస్తూ, అద్వైత సిద్ధాంతంలోని ఔన్నత్యాన్ని ప్రచారం చేస్తూ... ఆ సిద్ధాంతాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆమోదింపచేసారు.

అద్వైతం అంటే సత్యానికి అంతిమమైన స్థితి. అద్వైతము అనగా రెండవది లేనిది అని అర్థం. వ్యవహారంలో మనం ముచ్చటించుకునే బ్రహ్మం, జీవుడు, జగత్ అని మూడు విషయాలు లేవు. ఉన్నది ఒక్కటే అదే బ్రహ్మము. కనిపించే ప్రపంచమంతా బ్రహ్మమునకు భిన్నము కాదు. సత్ చిత్ ఆనందము, అనంతము, ప్రజ్ఞానఘనము అయినటువంటి ఆ బ్రహ్మము "నేనే" అంటే జీవుడని చెపుతుంది అద్వైతం. అలా అంతా ఒక్కటిగా ఉన్న ఏకత్వమని చెప్పినప్పుడు సాధారణ జనాలకు ఒక అనుమానము కలుగుతుంది. ప్రపంచం సుఖము దుఃఖములనే ద్వంద్వాలతో కూడుకొని నానా విధములుగా కనబడుతున్నది. అలాంటప్పుడు దుఃఖితుడైన "జీవి" సచ్చిదానందమూర్తియైన బ్రహ్మముతో సమానమని చెప్పడం ఎలా పొసగుతుంది అనే అనుమానం సహజంగానే వస్తుంది. ఆ అనుమానానికి సమాధానంగా... "ఈ బ్రహ్మాన్ని ఆశ్రయించి ఆవరించిన మహత్తు లేదా మాయాశక్తి ఉండడం మూలంగా వివిధాలుగా కనిపించినా అంతా ఒక్కటే" అని చెప్పబడింది. దీనినే "అభాస" అన్నారు. నామరూపాత్మకమైన ఈ జగత్తు అంతా కూడా "మిథ్యా" అన్నారు. దీనినే "బ్రహ్మ సత్యం జగన్మిథ్య" అంటూ అద్వైత సిద్ధాంతంగా శంకరులు పేర్కొన్నారు.

ఉన్నదానికి భిన్నముగా మరొకటి ఉంటే భయం ఉంటుంది (ద్వితీయాద్వై భయం భవతి). భయం ఉంటే నిరతిశయానందాన్ని పొందడం కుదరదు. కాబట్టి అద్వైతం తప్ప మరొకదానితో మోక్షం లభించదని నిర్ద్వంద్వంగా చెప్పారాయన. రెండవది ఉంటే కదా భయం ఉంటుంది.. అందువల్ల భయరహితమైన జీవనం అద్వైతం వల్ల మాత్రమే సాధ్యమౌతుంది. జీవాత్మ, పరమాత్మల ఏకత్వ భావనే అద్వైత సిద్ధాంతానికి ప్రాతిపదిక. అందుకే .. ఆదిశంకరులు ఒక వైజ్ఞానిక మహాశక్తిగా చెప్పబడ్డారు. వారి అద్వైతసిద్ధాంతం జీవచైతన్య ప్రాధాన్యాన్ని తెలిపేదే కానీ జడాన్ని బ్రహ్మగా అంగీకరించలేదు. రసానుభూతి ఉన్నవాడే పరమాత్మ కానీ రసానుభూతి లేని జడము పరమాత్మ కాదు అంటారు శంకరులు. నిజానికి ఆదిశంకరులను సరిగా అధ్యయనం చేసి అర్థం చేసుకోగలిగితే భారతీయ ఋషులందరినీ అధ్యయనం చేసినట్లే. "అభయం ప్రతిష్ఠాం విందతే" "ఏ తస్మిన్నుదరమంతరం కురుతే" "అథతస్య భయంభవతి" అని చెపుతుంది తైత్తరీయ ఉపనిషత్తులో ఆనందవల్లి. అనగా శాశ్వతమైన సుఖదుఃఖములు వేరుగా ఉంటే దుఃఖము ఉన్నచోట అదే శాశ్వతమౌతుంది కాబట్టి నిత్యానందకరమైన మోక్షాన్ని పొందడం అసంభవం. ఎందుకంటే రెండు సత్యపదార్థములు ఉండడం వీలులేదు. అయితే కనిపించే ఈ సుఖదుఃఖములు అన్నీ ఏమిటన్న ప్రశ్నకు అన్నీ "మిథ్య" అని చెప్పారు. ముక్కు చెవులు నోరు లాంటి వివిధావయములు ప్రత్యేకంగా గుర్తించబడినా అన్నీ కూడా శరీరం అనే సమష్టిలో ఎలా భాగంగా పరిగణించ బడతాయో... అలాగే నామరూపభేదాలు ఎన్ని

ఉన్నా అన్నీ ఆ పరబ్రహ్మతత్త్వాన్ని ఆశ్రయించి సమష్టి చైతన్యానికి ప్రతీకలే, అంటుంది, అద్వైతం. దీనిని సాధించేందుకు సాధనా పంచకమును చెప్పింది. వాటినే "అనుష్ఠాన, అధ్యయన, అభ్యాస, ఆధ్యాత్మ, అనుభూతి"లుగా చెప్పారు.

ఇక మధ్వాచార్యులు ప్రవచించిన మతం ద్వైతం. ద్వైతం .. జీవాత్మ, పరమాత్మలు రెండూ వేర్వేరుగా ఉంటాయని చెపుతుంది. సృష్టిలో కంటికి కనిపించే ప్రతిదీ.... కంటికి కనిపించని పరమాత్మ వాసుదేవుడి మీద ఆధారపడి ఉంటుందని, ఆయనే ఈ సృష్టికి మూలకారకుడని తెలుపుతుంది.

రామానుజాచార్యులు ప్రతిపాదించిన వేదాంత దర్శనము విశిష్టాద్వైతము. జీవుడు, ప్రకృతి, ఈశ్వరుడు - మూడూ సత్యములని విశిష్టాద్వైతము అంగీకరిస్తున్నది. 'చిత్' అనబడే జీవునితోను, 'అచిత్' అనబడే ప్రకృతితోను కూడియే ఈశ్వరుడుండును. శరీరములో జీవుడున్నట్లే, జీవునిలో అంతర్యామిగా శ్రీమన్నారాయణుడు ఉంటాడు. అజ్ఞానవశమున జీవుల సంసారబంధమున చిక్కుకొందురు. కానీ భగవదనుగ్రహమువలన, సద్గురుకృప వలన, భగవంతునకు శరణాగతులైనవారు అజ్ఞానమునుండి విముక్తులై, మరణానంతరము మోక్షము పొందుదురు. అలా నారాయణ సాన్నిధ్యము పొందినవారికి మరుజన్మలేదు.

వేదాంతశాస్త్రం కుల మతాలకు అతీతమైంది. నిజానికి వేదాంతశాస్త్ర ప్రవక్త వ్యాసభగవానుడే ఐనప్పటికీ, పరిష్కర్త ఆదిశంకరులే. భగవంతుడు జ్ఞానగమ్యుడే కానీ కర్మగమ్యుడు కాడు. శంకర సాహిత్యంలో ముఖ్యంగా చెప్పుకోవలసినది..అద్వైతపరంగా చెప్పిన ప్రస్థానత్రయ భాష్యం. బ్రహ్మ సూత్రాలు, ఉపనిషత్తులు, భగవద్గీత... ఈ మూడింటినీ కలిపి ప్రస్థాన త్రయం అంటారు. "జీవో బ్రహ్మైవ న అపరః"అనేది ఒక అత్యద్భుతమైన వైజ్ఞానిక సిద్ధాంతంగా పెద్దలందరూ గుర్తించారు. జీవాత్మయే పరమాత్మ కావడం వల్ల మానవుడు తనలోని జీవాత్మను కూలంకశంగా అర్థం చేసుకొని ఆ జ్ఞానంతో పరమాత్మను పొందవచ్చు అనేదే బ్రహ్మ సూత్ర భాష్యం యొక్క మూలప్రతిపాదన. కాగా వేదాల యొక్క అంతిమంలో వేదాల సారాంశంగా చెప్పబడినవి ఉపనిషత్తులు. ఈ రెంటి సారాంశంగా చెప్పబడింది గీత. ఈ మూడింటికీ భాష్యం చెప్పారు ఆదిశంకరులు.

అందులో గీతాభాష్యం భౌతిక జీవనాన్ని ఆధ్యాత్మిక జీవనాన్ని సమన్వయం చేస్తుందని నా విశ్వాసం. గీత ఆవిర్భవించిన సందర్భాన్ని పరిశీలిస్తే.... అర్జునుని బలపరాక్రమాలను నమ్మి పాండవులు యుద్ధానికి వచ్చారు. వారిని అనుసరించిన సైన్యం 7 అక్షోహిణులే అయినా అర్జునుని శస్త్రాస్త్ర సంపదపైన, బాణ విద్యా కౌశల్యం పైన ఉన్న విశ్వాసంతో పాండవ సైన్యం యుద్ధానికి సన్నద్ధమైంది. అప్పుడు కృష్ణునితో ఇరుసేనల మధ్యలో రథాన్ని నిలపమని అడిగాడు అర్జునుడు. అటువైపు ఇటువైపు బలాలను ఒకసారి పరికించిన అర్జునునిలో సంశయం/ సందిగ్ధం పాదుకున్నది. ఫలితంగా "అహంకార మమకారాదుల" బంధనాలలో చిక్కిన అర్జునుడు "తినజాలను నెత్తుటి కూడు మాధవా" అంటూ... యుద్ధం చేయలేనని అస్త్ర సన్యాసం చేసాడు. అప్పుడు కృష్ణపరమాత్మ చెప్పిన గీతాబోధ ఈనాటి కార్పోరేట్ పెద్దలకూ శిరోధార్యమైంది. కృష్ణుడంటాడు... "స్వధర్మం నిధనం శ్రేయం, పరధర్మో భయావహ" .. స్వధర్మం అంటే... బాహిరమైన ఏ ప్రలోభాలకు లోను గాకుండా, ఏ పక్షపాత

బుద్ధిలేకుండా, తాను చేయవలసిన కర్మలను ఆచరించడం స్వధర్మం.. అలాకాక ఎవరి ప్రమేయంతోనో, భయం వల్లనో తన కర్తవ్యాన్ని విడిచిపెట్టడం పరధర్మం అనబడుతుంది. ఇక్కడ అర్జునుడు తాను ఆచరించ వలసిన కర్తవ్యం యుద్ధం చేయడం... దానికి భిన్నంగా .. కౌరవులను తాను చంపుతున్నాననే "అహంకారం"తో... తన సైన్యాన్ని కౌరవసేన చంపుతుందనే "మమకారం"తో యుద్ధాన్ని సన్యసిస్తాననడంనిజానికిఅసమంజసం.

అప్పుడు కృష్ణుడు... చేసిన కర్తవ్యబోధయే భగవద్గీత.. యుద్ధం చేయకపోతే సరే.. దానికి కారణం చెప్పవయ్యా అంటాడు. దానినే మనం Purpose లేదా Cause లేదా ప్రయోజనం అందాము. అయితే ప్రతి వ్యక్తికీ Likes and Dislikes ఇష్టాయిష్టాలు ఉంటాయి.. ఈ రెంటిలో .. ప్రయోజనమా లేక ఇష్టాయిష్టాలా... ఏది ఆదరణీయమనేది గుర్తించాలి. Always, our Likes and Dislikes should subordinate to the Purpose of our Life. ఫలితం ఏదైనా ప్రయోజనం మాత్రం యుద్ధం చేయడమే... దానికి భిన్నంగా ఆలోచిస్తున్నాడు అర్జునుడు. అందుకే గీతాబోధ చేయవలసి వచ్చింది.. కృష్ణునికి. కృష్ణుడందుకే ముందుగా కారణం చెప్పమన్నాడు.. శంకరులు తమ భాష్యంలో... కృష్ణుడు అర్జునుని యుద్ధం చేయమని కానీ.. యుద్ధం చేయవద్దని కానీ చెప్పలేదు.. నేనే ఎదుటివారిని చంపుతాననుకోవడం అహంకారం... నావారిని ఎదుటివారు చంపుతారనుకోవడం మమకారం... కాబట్టి ఈ అహంకారమమకారాలకు లోను కాకుండా నిర్ణయం తీసుకొమ్మన్నాడు. చివరగా "యథేచ్ఛసి తథాకురు" అంటూ గీతను ముగించాడు, కృష్ణ పరమాత్మ.

శంకరుల సాహిత్యాన్ని ఆధారం చేసుకొని ఒక్కసారి వారి బోధల సారాంశాన్ని పరిశీలిస్తే... ధర్మం - ఇతరులు తనపట్ల ఎలా ప్రవర్తిస్తే తాను బాధపడతాడో ఆ విధంగా తాను ఇతరుల పట్ల ప్రవర్తించకపోవడం ధర్మంగా భారతం చెపుతుంది. అలాగే తాను ఆచరించే కర్మల వల్ల తనకు.. ఇతరులకు ప్రయోజనం కలగాలి. సోమరితనాన్ని వదిలివేయమని చెపుతున్నాడు.. "ఆలస్యం హి మనుష్యాణాం శరీరస్థో మహాన్రిపుః".. ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండమని చెపుతున్నారు శంకరులు. "ఉత్సాహం సాహసం ధైర్యం బుద్ధిశ్శక్తిః పరాక్రమః" ఇవి ఎక్కడ ఉంటే అక్కడ విజయం ఉంటుందని చెపుతారాయన. నిరంతరం నేర్చుకోవడం జీవి లక్షణం కావాలి అలాగే నేర్చుకున్నది ఆచరించకపోవడం మూర్ఖత్వం అంటారాయన. ఇతరులను వారి అవసరాలకు ఆదుకోవడం కన్నా గొప్ప మానవత్వం లేదు అంటారు. ఎవరిలోనైతే సత్యం, సహనం, ఓర్పు ఉంటాయో అతడు విజయ సాధకు డౌతాడంటారాయన- హింస వల్ల కలిగే పాతకాన్ని మించిన పాపం మరేదీ లేదని చెపుతారాయన - వినయ సంపన్నతయే అన్నింటికన్నా ఉన్నతమైనది అంటారు. వస్త్రేణ వపుచా వాచా విద్యయా వినయేవచ.. ధనం, విద్య, కీర్తి ఇవి జీవితంలో సాధించాల్సినవి. వాటిని సాధించడమే కాదు వీటిని కాపాడుకోవాలి కూడా అంటారు. ఆరాధ్యదైవాన్ని యాంత్రికంగా పూజించి చేతులు దులుపుకోవడం కన్నా ఆచరణలో ఉన్నతత్వం ఉంది అంటూ బోధిస్తున్నారు.

శంకర సాహిత్యం... ముఖ్యంగా సౌందర్యలహరి..

రెండు పార్శ్వాలలో సాగుతుంది. ఒకటి "శ్రీ విద్యా పార్శ్వం" కాగా రెండవది "అలంకారిక కల్పనా పార్శ్వం". లహరి అంటే గొ-ప్పనైన తరంగాలు... ఆయన మనసులో సృష్టి స్థితి లయాలకు అధినాయకి యైన అమ్మ స్మ-రణలో కలిగే ఆనందాతిశయ తరంగాలే ఆనంద లహరియై, సౌందర్య లహరియై పల్లవిం-చింది... రసార్ణవమై సరసుల హృదయాలలో ప్రవహించింది... రంజింప చేసింది. సౌందర్యల-హరిలోని మొదటి 41 శ్లోకాల-ను ఆనందలహరిగా... మిగతా 59 శ్లోకాలను సౌందర్యలహరి-గా చెపుతారు. రూపరహితమైన మొదటి శ్లోకాలు అంతర్ముఖం-గా ఆరాధించాల్సినవి కాగా రూప సహితంగా అమ్మను వర్ణించే రెండవ శ్లోకాలు బహిర్ముఖం-గా ఆరాధించాల్సినవి.

సౌందర్యలహరిలో మొదటి శ్లోకంలోనే వారు... అమ్మతో కలిసినప్పుడే అయ్యకు అస్తిత్వం... అంటారు..

శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం న చే దేవం దేవో నఖలు కుశలః స్పందితు మపి అతస్త్వా మారాధ్యాం హరిహర విరించాదిభిరపి ప్రణంతుం స్తోతుం వా కథ మకృత పుణ్యః ప్రభవ-తి! (సౌందర్యలహరి) -1)

అమ్మా! సకల మంగళో-పేతుడైన సదాశివుడు కూడా నీతో కలిస్తే గాని ఈ జగత్తును సృజిం-చలేడు. నీతో కలవని సదాశివునికి స్పందించడానికి లేదా కదలడా-నికి కూడా శక్తి లేదు. త్రిమూర్తులు మొదలైన దేవతలచే పూజలం-దుకునే నీకు నమస్కరించాల-న్నా, నిన్ను స్తుతించాలన్నా పూ-ర్వజన్మ సుకృత ఫలం ఉండాలి.. అంటారు శంకరులు.

ఇక్కడ చెప్పబడ్డ "హరిహర విరించి"లలోని "హరుడు" త్రి-మూర్తులలోని శంకరుడు కాదని గుర్తించాలి. ఈ శివుడిని సదా-శివుడు అంటాము. సృష్టి కీతడే ఈశ్వరుడు లేదా ప్రభువు. అనేక రకములైన పనులను చేసే శక్తిని "ప్రభువు" అంటాము. సృష్టి, స్థితి, లయము, తిరోధానము, అను-గ్రహము అనేవి పంచకృత్యము-లు. సృజన - క్రమపద్ధతిలో ఈ సృష్టి సాగడం.. స్థితి, స్థూలరూ-పమైన పంపంచాన్ని సూక్ష్మరూ-పంగా మార్చడం లయం లేదా సంహారం.. పునస్సృష్టి వరకు ఈ సూక్ష్మరూపాన్ని పరిరక్షించడం.. తిరోధానం... తిరిగి ప్రపంచంలో అవసరమైన వాటిని అవసరం లేని వాటిని విభజించి అనుగ్ర-హించి ఇవ్వడం.. ఇవి పంచకృ-త్యాలుగా చెపుతారు. నిజానికి ఈ పంచకృత్యాలు మనలో నిత్యమూ జరుగుతూనే ఉంటాయి. ఈ పంచకృత్యములు నిర్వహించు-టకు శక్తి కలిగినవాడు, సదా-శివుడు. మరి అతనికా "శక్తి" ఎలా వచ్చింది... అంటే శక్తిని కూడి ఉండడం వల్లమాత్రమే. ఇక్కడ "దేవ" అనే మరొకశబ్దం వాడారు. అనగా స్వయం ప్రకాశ-స్వభావం కలిగినవాడు లేదా సార రూపముగా సృష్టియందంతా దాగియున్నవాడు. అమ్మవారిని "స్వప్రకాశా" అనగా తన వెలుగు-లతో అన్నింటినీ వెలిగించే తల్లి అంటుంది లలితా సహస్రనామం.

సృష్టికి ముందు శక్తి మాత్రమే అంతటా ఉన్నది. ఆమెయే త్రిమూర్తులను సృ-జించినది. తదుపరి సకల సృష్టి జరిగింది. నిరాకార నిర్గుణ పరబ్ర-హ్మము నైన శక్తి మరొక పార్శ్వమే సదాశివుడు. ఆ సదాశివునిలో సృ-ష్టిచేయాలనే సంకల్పం కలిగింది. దానితో అతనిలో సత్యమైన స్పం-దనలు అనగా కదలికలు లేదా ప్రకంపనలు కలిగాయి. అవి

అమ్మవారి "ఇచ్ఛ" వల్ల మాత్రమే కలిగాయి. సత్యమైన అనడం వల్ల అవి వ్యర్థమైనవి కావని చెప్పుకోవాలి అంటే ఆ స్పందనలకు సృష్టి జరగడమనే ప్రయోజనం ఉన్నది. జరగడం లేదా జరుగుతున్నది అంటే ఎవరో చేస్తున్నారు అన్నట్లే. అంటే వారిలో సంకల్పం ఉన్నది, కామన (కోరిక) ఉన్నది. సంకల్పం, కామనలు కలవడమే "ఇచ్ఛ" అంటాము. చేస్తాను అనేది "సంకల్పం" కాగా చేయాలి అనేది "కామన". చేయడానికి ఏం కావాలో, ఎలా చేయాలో తెలుసుకోవడం "జ్ఞానం". ఇచ్ఛ ఉన్నది, జ్ఞానం ఉన్నది... కార్యం జరుగుతుందా... లేదు దానిని చేయాలి. ఆ చేయడమే "క్రియ". సదాశివుడు లేదా ఈశ్వరుడు ఇచ్ఛాశక్తితో కలసినప్పుడే కార్యం సాకారమౌతుంది. జ్ఞాన క్రియాశక్తులు కలసి ఇచ్ఛాశక్తిని పరిపూర్ణం చేస్తాయి. ఆ ఇచ్ఛాశక్తినే "శివా" లేదా అమ్మవారు అంటున్నాము. అనగా "శివుడు" శివానీతో కలసి నప్పుడే ఏదైనా చేయడానికి సమర్థత కలిగి ఉంటాడు.

"శక్తిః ప్రాణశ్చ జీవశ్చ మంత్రోనాదః శివోరపి" అనగా మంత్రశాస్త్రం సిద్ధించాలన్నా శక్తియే ప్రాణము జీవము అవుతున్నది. వర్ణమాలలో "అ"కారం నుండి "అః"వరకున్న అచ్చులు శక్తిరూపాలుగా, "క"కారం నుండి "క్ష"కారం వరకున్న హల్లులు శివుని రూపాలుగా చెపుతారు. నిజానికి శివశక్తి రూపాలు వేరువేరు కాదు. ఒకటి లేకుండా మరొకటి లేదు. అందుకే అమ్మను "శివశక్త్యైక్యరూపిణీ" శివశక్తుల అద్వైత బిందు స్వరూపము అంటుంది లలితా సహస్రనామం.

అంతటి లోతైన విజ్ఞానం కలిగిన వాడు కాబట్టే యోగ వాసిష్టం, భృగు గీత, భగవద్గీత, వేదాంత డింఢిమము లాంటి పలు గ్రంథాల సారాంశాన్ని ఒక్క శ్లోకంలో చెప్పారు.. ఆదిశంకరులు...

కిం జ్యోతిస్తవ భానుమానహని మే రాత్రౌ ప్రదీపాదికం
స్యాదేవం రవిదీపదర్శనవిధౌ కిం జ్యోతిరాఖ్యాహి మే,
చక్షుస్తస్య నిమీలనస్య సమయే కిం ధీర్ధియోదర్శనే
కిం తత్రాహమతో భవాన్ పరమకం జ్యోతిస్తదస్మి ప్రభో!

(గురువు శిష్యుల సంభాషణము)

గురువు: వత్సా! నీకు వస్తువులను చూడడానికి అవసరమైన వెలుగు ఏమిటి? అని ప్రశ్నిస్తున్నాడు.. దానికి ...

శిష్యుడు: ఆర్యా! పగలు సూర్యుడు, రాత్రి దీపములు మరియు చంద్రుడు..

గురువు: అయితే ఆ సూర్య చంద్రులను దీపాన్ని గుర్తించుటకు ఏది సహాయపడుతున్నది?

శిష్యుడు: నేత్రము (కళ్ళు) అన్నాడు..

గురువు: బాగున్నది .. మరి నీవు కళ్ళు మూసికొన్నప్పుడు ఎలా చూస్తున్నావు?

శిష్యుడు: అయ్యా నా బుద్ధి చేత...

గురువు: అది సరే కాని ఆ బుద్ధిని చూచు జ్యోతి ఏది?

శిష్యుడు: ఆర్యా.. అదే నేను, అనగా ఆత్మ. ప్రభో! మీరు, నేను ఆ పరం జ్యోతి స్వరూపముగు ఆత్మయే అని తెలిసినది.

ఇలా తాను జీవించిన కొద్దికాలంలోనే అజ్ఞానంతో చీలిపోయిన సమాజాన్ని సరైన మార్గంలో ప్రయాణింపచేసిన అపర శివావతారం ఆదిశంకరాచార్యులు. వారి సాహిత్యం ముముక్షువులకు దారిచూపడం వల్ల ప్రజాదరణ పొందింది. ఆది శంకరుల జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ..

శుభాకాంక్షలతో . .

- పాలకుర్తి ఉమ

# భక్తి జ్ఞాన విభాగాల పరిశీలన



పాలకుర్తి రామమూర్తి

ఎప్పుడైతే మనస్సును, మనసు స్వభావాన్ని, మనసు పనితీరును, మనస్సు యొక్క నడతను. నడకను మనం అర్థం చేసుకుంటామో అప్పుడు మనమా మనస్సు నుండి విముక్తి పొందినట్లుగా భావించాలి. అలా అర్థం చేసుకోనంత వరకు మనస్సు యొక్క ఆలోచనా బంధనాలలో ఉన్నట్లుగానే భావించాలి. అర్థం చేసుకోవడం అంటే అవగాహన, గ్రహింపు లేదా జరుగుతున్న విషయం ఎలా జరుగుతున్నదో పరిశీలన. దీనిని రెండు విధాలుగా చెప్పుకోవాలి. మొదటిది మనకున్న "పూర్వ నిశ్చితాభిప్రాయాల" (Pre-conceived Notions) ద్వారా దానిని పరిశీలించడం కాగా రెండవది "ఉన్నది ఉన్నట్లు" (As it is) గా చూడడం. అర్థం చేసుకోవడం ద్వారా పొందిన అనుభవాన్ని"వివేచన" (Wisdom) అంటాం. కాగా విషయాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తూ, మన అవగాహన మేరకు దానిని మన భాషలో పదాల ద్వారా ఇతరులకు వివరించే ప్రయత్నం చేయడం విజ్ఞానంగా చెప్పుకోవచ్చు.

విజ్ఞానం నుండి వివేచన వరకు సాగే పరివర్తనాక్రమం (Transformation Process) లో ఎన్నో స్థాయిలలో విషయ స్వరూపం ప్రకటితమౌతుంది. ముందుగా పరిసరాల ప్రభావంతో మనకు తోచిన లేదా కలిగిన ప్రకాశం (spark) ఒకటి. దానిని దత్తాంశము (Data) అందాం. దానిని క్రమపద్ధతిలో కూర్చుకున్న సమయంలో అది సమాచారము (Information) గా మారుతుంది. దానికి పూర్వాపరాలను జోడించినప్పుడది జ్ఞానం (Knowledge) అవుతుంది.

విశేషమైన జ్ఞానం విజ్ఞాన మనబడుతుంది.. ఆ విజ్ఞానాన్ని సమాజంతో అన్వయించి ఫలితాలను పరిశీలించి ఏది యుక్తమో ఏది అయుక్తమో నిర్ధారించుకున్న వేళ అది వివేచనగా (Wisdom) రూపు దాల్చుతుంది. అయితే ఈ జ్ఞానం వికసించి, వివేచనగా రూపాంతరం చెందినప్పుడే అది విశేష జ్ఞానం లేదా విజ్ఞానంగా పిలువ బడుతుంది. అలా రూపాంతరం చెందే క్రమంలో దానిని వివిధ గతులలో పరిశీలించే సమయంలో మనకంటూ ఒక నిశ్చితాభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది.

సాధారణంగా "యదార్థాన్ని" నిరూపణ చేసుకునే క్రమంలో ఇతఃపూర్వం మనం పొందిన విజ్ఞానానికి తదనుబంధమైన సమాచారాన్ని వివిధ మార్గాల గుండా సేకరించి, సమకూర్చి దానిని సుసంపన్నం చేస్తాం. దానినే మనం బోధ(Enlightenment) అంటాం. అయితే ఈ క్రమంలో మనలోని పూర్వ నిశ్చితాభిప్రాయాలను దూరంగా పెట్టలేకపోతే, బోధ (Enlightenment) యొక్క యథార్థ స్వరూపం ఫలితాలలో ప్రతిబింబించదు. చిత్త విభ్రాంతి బోధకళకు అవరోధమవుతుంది. దానినే snaring of enlightenment లేదా entrapping ofenlightenment అంటాం. అవి ఇతరుల అభి-

ప్రాయాలకు భిన్నంగా ఉన్న సమయంలో వివాదాలకు తెరతీస్తాయి. మనమేర్పరచుకున్న అవగాహనా పరిధిలో మాత్రమే మన ఆలోచనలను ప్రసరింప చేయడం వల్ల మన బోధకు పరిమితులను ఏర్పరుస్తూ... ఆ అసత్యాన్ని మనం త్రికరణ శుద్ధిగా విశ్వసిస్తూ, దానినే అవగాహనా లేమితో ప్రచారం చేస్తూ.... దానికి భిన్నమైన ఏ వాదననైనా ఖండిస్తూ... మన అసహనాన్ని (Intoleranceను) ప్రదర్శిస్తుంటాము. సత్యశోధకులైన మహనీయులు మాత్రమే తమ పూర్వ నిశ్చితాభిప్రాయాలను దూరంగా పెట్టి, ఇతరుల ఆలోచనలలోని యదార్థ స్వభావాన్ని తమ ఆలోచనలతో సమన్వయం చేసుకుంటూ, ఏది శాశ్వత సత్యమో దానినే ఆవిష్కరించే ప్రయత్నం చేస్తుంటారు.

ఆ ప్రయత్నంలో మొదటగా మనలో కలిగేది మేలుకొలుపు (Awaken State). ఈ స్థితిలో ఏదో జరుగుతుందనే భావన మనలో ఏర్పడుతుంది. కాని దానిని ఊహించలేము. సాధనలో ఆ స్థితిని (మేలుకొలుపు) దాటిన సాధకునికి, సూక్ష్మగతిలో కూడా శరీరం, మనసు ఈ రెండూ ప్రాకృతిక స్పందనలను గ్రహించగలిగిన స్థితిలో చైతన్యవంతమవుతాయి. ఎప్పుడైతే మన ప్రమేయం లేకుండానే మన పరిసరాలలో ఏదో జరుగుతుందని మనకనిపించినప్పుడు, మనకు తెలియకుండానే మనలో ఆ పరిస్థితిని ఎదుర్కొనే సన్నద్ధత లేదా పరిసరాల ప్రకంపనలను గ్రహించే చైతన్యం వెలుగు చూస్తుంది. దీనినే సన్నద్ధత (Alertness) అంటాం. ఈ సన్నద్ధత పరిమితుల నధిగమించి ప్రతి సన్నివేశంలో, అన్ని పరిసరాలలో మరియు వాటికి సంబంధించిన అన్ని విభాగాలలో స్పందించే స్థాయికి మనసు చేరడం చైతన్యం (Awareness) గా చెప్పుకుంటాము. ఈ చైతన్యం ఉన్నత స్థాయిలో బాధ్యతాయుతంగా స్పందిస్తే మనలో కలిగేది జాగృతి (Higher ability of awareness) అంటాం.

ఈ పరిణామాలన్నింటినీ సామాన్యీకరించలేము. ఎందుకంటే... ఈ స్థితిని లేదా స్థాయిని పొందేందుకు సాధన కావాలి. అదీ నిరంతరం కొనసాగాలి. దానికి శ్రద్ధ (interest), ఉత్సాహం (enthusiasm), సన్నద్ధత (Readiness), అంకితభావం (dedication), మనో నిశ్చయం (determination), చేతన (drive) కావాలి. ఈ సాధన నిరంతరం నిరంతరాయంగా సాగడం వల్ల మనలో ఉద్దేశపూర్వకంగా కాకసహజంగా స్పందించే ప్రవృత్తి (Instinct), హేతువాద పద్ధతి కాకుండా సత్యాన్ని వాస్తవాన్ని తెలుసుకోవడం (intuition) మరియు మనసులో కలిగి ఉండే ఉద్దేశ్యములను (intentions) గుర్తించి వాటి కనుగుణమైన రీతిలో స్పందించే చైతన్య స్థాయి ఉన్నతీకరింపబడుతుంది.

ఆ స్థాయినే ఉన్నత చైతన్యస్థితి (super consciousness)గా చెప్పుకుంటాము. ఆ స్థాయిలో మన ఆలోచనలు వాటి పరిణామాలు వాటి అవ్యక్త స్థితిలోనే అవగతమౌతాయి. ఆ స్థాయిలో ఆత్మ శక్తి లేదా జీవాత్మ పరాత్మతో, పరమాత్మతో అనుసంధానమౌతుంది. దానితో ప్రకృతిలోని ప్రతి జీవి యొక్క మనస్సు, హృదయం మరియు ఆత్మల స్థాయిలో (heart mind and spirit level-లో) అనుసంధానింప బడిన అంతశ్చైతన్యం వల్ల మనలను మనం అంతటా చూడగలుగుతాము, అలాగే సృష్టి అంతటినీ మనలో చూడగలుగుతాము. దానినే ఈశిత్వము అంటారు. ఈ ప్రక్రియను పరివర్తన

(Transformation) అంటాము.

మన కెదురైన ఒక్కొక్క సన్నివేశంలో మన స్పందన ఒక్కొక్క విధంగా ఉంటుంది. ఎదురైన పరిస్థితులకు ఒకసారి సకారాత్మకంగా స్పందిస్తాము దానినే అనుక్రియ (Responding) అంటాం. అలాగే ఒక్కొకసారి ప్రతిస్పందన ఉంటుంది దానినే ప్రతిక్రియ (Reaction) అంటాం. ఈ అనుక్రియ (Response) సన్నివేశాన్ని అర్థం చేసుకొని సకారాత్మకంగా స్పందించడం వల్ల కలుగుతుంది. కాగా ప్రతిక్రియ (Reaction) మన గత అనుభవాల దృష్ట్యా ఏర్పరచుకున్న భావనల వల్ల కలుగుతుంది.

ఈ రెంటికి భిన్నంగా సహజ స్వీకృతి (Natural Acceptance) నిలుస్తుంది. అంటే దేశ కాలమాన పరిస్థితులు, మన గత అనుభవాలు, పూర్వ నిశ్చితాభిప్రాయాలు వేటినీ పరిగణనలోకి తీసుకోకుండా స్పందించే విధానం అది. ఇది ప్రజలందరికీ ఒకే విధంగా ఉంటుంది, నిరంతరమూ అలాగే ఉంటుంది.

ఈ సహజ స్వీకృతి (Natural Acceptance) ఆధారంగా సరైన విధానంలో పరిస్థితులను సరిగా అర్థం చేసుకోవడం, ఏ ప్రలోభాల వలయంలో చిక్కుపడకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఆ మార్గంలో పయనించడం స్వధర్మం అనబడుతుంది.

దీనినే స్వతంత్రత అని కూడా అంటాం. అలాకాక ఏదో ఒత్తిడికి లోనయి లేదా ప్రలోభాలకు లొంగి లేదా శిక్షలకు భయపడి తమ సహజ స్వీకృతికి భిన్నంగా ప్రవర్తిస్తే దానిని (fear of punishment or attraction of rewards) పరధర్మము అంటాం. సరిగా అర్థం చేసుకోవడం (Right Understanding) అంటే మానవ నైపుణ్యాలను ఉన్నత స్థాయిలో (higher order of human skills) అధ్యయనం చేయడం, ప్రభావవంతంగా ఉపయోగించుకోవడంగా చెపుతారు. సరిగా అర్థం చేసుకోవడం వల్ల సాక్షాత్కారం (Realisation) కలుగుతుంది. ఈ సాక్షాత్కార ప్రక్రియ రెండు మార్గాలలో సాగుతుంది. ఒకటి భక్తి మార్గము రెండవది జ్ఞానమార్గము.

భక్తి మార్గములో మొత్తంగా సమర్పణాభావన ఉంటుంది. భక్తిలో దేవుడు, మహిమలు, దానికి సంబంధించిన గాథలు, విశ్వాసం, భజనలు, పారవశ్యం లాంటివి ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఇక్కడ సత్యశోధనకన్నా విశ్వాసమే ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఒక గురువును ఏర్పరచుకొని వారిని నమ్ముతూ, వారి మార్గంలో పయనించడం, విగ్రహారాధనలో తన్మయత్వాన్ని పొందడం ప్రముఖంగా కనిపిస్తుంది. ఈ ప్రక్రియలో మనలోని పూర్వనిశ్చితాభిప్రాయాలే బలంగా ఉంటాయి. గురువు అయోగ్యుడైనా అతని మార్గాన్ని విడవని మౌఢ్యం (అనవచ్చో లేదో) మనలో పాదుకుపోతుంది. జ్ఞాన ప్రసక్తి ఇందులో కనిపించదు. బలమైన సంకల్పబలం, సమర్పణాభావన, తన్మయత్వంతో కూడిన ఆరాధన, ఉపాస్య దైవ స్వభావనలోకి తీసుకు వెళుతుంది. అదే అంతిమమనే అభిప్రాయంలో అక్కడే ఆగిపోయే ప్రమాదమూ దీనిలో ఉంటుంది. భ్రమర కీట న్యాయం ప్రకారం ఏ దేవత మన ఉపాస్య దైవమయితే ఆ స్థితిలోకి వెళ్ళగలుగుతాము. ముందుకు చూడలేము కాబట్టి ముందుకు పోలేము.

ఇక జ్ఞానమార్గం అనంతమయినది. ఏది ఈ జగత్తు-

కు మూలమయినదో, ఏది మన అస్థిత్వాన్ని నిర్ధారిస్తూ ఆధారమవుతున్నదో ఆ మూలాలను తెలుసుకునే విధానంలో, ఆ అన్వేషణలో ముందుకు సాగడం జ్ఞాన మార్గ సాధన. ఇక్కడ ఆలోచనకు, ఆవేదనకు, ఆరాటానికి, సంవేదనకు సంతృప్తికరమైన సమాధానం లభించే వరకు అన్వేషణ కొనసాగుతూనే ఉంటుంది.

తపన తపస్సుగా మారితే, అంతరంగం సత్యాన్వేషణాజ్వలితమై జ్ఞాన ప్రవాహ జలధారలకై పరితపిస్తే, మనసులోని ఒక్కొక్క ముసుగునూ తొలగించుకుంటూ, తెలిసిన దానిని మీమాంసాదుల చేత పుటం పెడుతూ సాగే అన్వేషకునికి తన సాధనలో కలిగే భావనా దీప్తి, అనంతమైన చైతన్యంలో తానూ అంతర్భాగమేనని అవగతమవుతుంది. ఆ దీప్తి అక్షరమైనదే కాని అక్షర బద్ధం కానిది. జ్ఞాన మార్గం మూఢత్వాన్ని విశ్వసించదు. అలాగని హేతువు లేదనిపించిన దానికి హేతువును కల్పించే ప్రయత్నమూ చేయదు. "ఉన్నది ఉన్నట్లు"గా తెలుసుకొని "యెఱుక"ను పొందే ప్రయత్నం చేస్తుంది. ఏ విశ్వాసాన్నీ కాదనదు... ఆదరించదు. కర్మలను విడిచిపెట్టదు, విడవమని ప్రోత్సహించదు. తనలోని అనంతమైన కర్మఫలాన్ని ప్రక్షాళన చేసుకునే ప్రయత్నం చేస్తుంది. తదనుగుణమైన జ్ఞానాన్ని ప్రోది చేసుకుంటుంది. తాత్వికాంశాలకు గాక లౌకికాంశాలకు ప్రాధాన్యత నీయదు. కర్తవ్యాన్నీ విస్మరించదు. కర్తవ్యపాలనలో కలిగే కర్మఫలితాన్ని త్యాగం చేయడం వల్ల ఆ సంస్కారానుభవాన్ని పొందే మార్గాన్ని త్యజిస్తుంది.

"పూర్ణ మిదం పూర్ణమదః" లాంటి శాంతి మంత్రాలు కానీ, ప్రశ్నోపనిషత్తు లాంటి ఉపనిషత్తులు కానీ ఈ సృష్టి అంతా ఆ పరమాత్మ యొక్క అనంత శక్తి ప్రకటన మాత్రమేనని, సృజించబడలేదని నిర్ధారిస్తున్నాయి. (కొందరు ఇది తప్పంటారు. పరమాత్మ సృజించారని అంటారు. వారితో పేచీకూడా లేదు. శంకరుల అద్వైతాన్ని దృష్టిలో పెట్టుకొని విచారిస్తున్న అంశం ఇది). ఈ ప్రకటిత విశ్వం విశాలమై విస్తృతిని సంతరించుకోవడం వైష్ణవమవుతుంది. ఇది వ్యక్తీకరణము లేదా వ్యక్తము. విశాలత్వం ఏకీకృతమై, అంతర్ముఖమైన సమయంలో నిశ్చలానంద స్థితమై, మరొకదానిని గ్రహించలేని స్థితిలో అదే శివముగా అభివ్యక్త అవుతుంది. ఈ రెండూ భక్తిలో అంతర్భాగాలే. భక్తి వేడడంలో నిలుస్తుంది.... ఎదుటివారి ఔన్నత్యాన్ని గుర్తిస్తుంది, గౌరవిస్తుంది, ఆశిస్తుంది.

జ్ఞాన మార్గంలో ఆశయమే కాని ఆశించడం ఉండదు (తప్పయితే చెప్పండి). అర్హత ప్రాతిపదికన సాధించడం, నిరంతర సాధన వల్ల మూలాలను తెలుసుకోవడం, మూల్యాలను అంతర్భాగం చేసుకోవడం ఈ మార్గంలో ప్రత్యేకంగా నిలుస్తుంది,

గమ్యం ఒక్కటే... మూలానికి చేరడం, మార్గాలు మాత్రమే రెండు. ఆ రెంటిలోనూ జాగరూకత చాలా అవసరం. అనర్హత ప్రలోభాలను ఆదరిస్తే సాధనలో అవివేకత చోటుచేసుకుంటుంది. అవివేకత ఆధిక్యతను ప్రదర్శిస్తే కనుల ముందు మార్గం మసకబారుతుంది. మసక బారిన మార్గంలో అగమ్యమైన గమనం అగాథంలోకి నడిచే ప్రమాదం ఉంటుంది. అందుకే జాగరూకత రెండు మార్గాలలోనూ అవసరమని ఆయా మార్గాలలో ముందుకు సాగుతున్న విజ్ఞులు తమ వెంట నడిచే వారిని హెచ్చరిస్తున్నారు. స్వస్తి..

పాలకుర్తి రామమూర్తి

# పగలబోయే వార్త!



**ఎలక్ట్రాన్**

విజయబాబు మెరుపు అనే విద్యాధికుడు భారతసంతతికి చెందిన ఓ యువతి ఉపాధ్యక్షురా లుగా ఉన్న తెల్లతోలు దేశంనుంచి భారతదేశంలోని దక్షిణాది ప్రాంతంలో రెండుముక్కలైన అఖండతెలుగు రాష్ట్రపు తీర భాగంలోని నల్లమొగలి జిల్లాలోని స్వగ్రామమైన తెల్లమల్లిపురంలో ఓ తెల్లవారుఝామున వచ్చి చేరి, తల్లి ఇచ్చిన డబల్ వాల్ స్టీలు గ్లాసులోని ఫిల్టర్ కాఫీని తాగుతూ టి.వి ఆన్ చేశాడు. తెల్లమల్లిపురం గ్రామదేవత తెల్లమల్లెమ్మ అమ్మవారికి భక్తులు అర్పించుకొన్న చీరలు మాయమౌతున్నాయనీ, తెలుగు సాంప్రదాయాలు ఒడ్డును కోసుకుని ముంచెత్తుతున్న ఉప్పాడ సముద్రంలో కలిసిపోతున్నాయనీ, బిగువైన పాశ్చాత్య దుస్తులలో ఉన్న ఓ నారీ వ్యాఖ్యాత వేగా తెలుగు ప్రసారవాహినిలో వాపోతోంది. అదే సమయంలో దిగువనునున్న నీలం అంచులో తెల్లని అక్షరాలు పరుగులు తీస్తున్నాయి. “పగులుతోన్న వార్త: భారతీయ ప్రవీణుడికి నాసా స్వస్తి. వివరాలు త్వరలో.”

తల్లి సోఫాలో కొడుకు పక్కన కూర్చుని, ”విజ్జూ! ఇలా చిక్కిపోయవేమిట్రా! తిండి సౌకర్యం లేదా? రెండేళ్లక్రితం వచ్చినప్పుడు పెళ్లిమాటెత్తితే ఇదిగో అదుగో అంటూ పారిపోయావు. నా అన్న తన కూతురికి ఎన్ని సంబంధాలు వచ్చినా కాదని, అమ్మాయితోబాటు నాలుగెకరాలు ఇస్తానంటూ నీమీదే ఆశలు పెట్టుకొని కూర్చున్నాడు. నాలుగు ముక్కలైనా మాట్లాడకుండా రావడంతోనే టీవీ ముందరకూర్చుని ఈ గోలవినడమేమిటి? అమ్మవారి చీరలేమిటి, దేశంలోనే చీరకట్టుడు కొండెక్కి కూర్చుంటోంది. నీకు తెలియదుకాని అమ్మవార్ల గుడిలోనే అమ్మ కట్టిన చీరలు అని మభ్యపెట్టి, కాస్త పసుపు కుంకుమలు అద్ది మామూలు చీర్లను భక్తులకు అమ్మేస్తున్నారు. ఆ లావాదేవీలకి లెక్కాపత్రం లేదు.”

“అమ్మవారికి భక్తులు సమర్పించుకొన్న వాటిలో కాసుల్ని తీసుకొంటూ, చీరల్ని ట్రస్ట్ సభ్యులే అమ్మిపారేయడానికి ప్రభుత్వదేవాదాయశాఖ అధికారుల అప్రకటిత అనుమతి లభిస్తోంది. అమ్మవారి గుడి ప్రధాన పూజారిణి కూతురి కొడుకు నాకు మంచి స్నేహితుడు. సంగతేమిటని ఈ సాయంత్రం వెళ్ళి వాణ్ని కనుక్కుంటాను. ఈ చీరల సోది మాని నాకు పదింటికి పెసరట్టు వేసి ఉప్మాతో పెట్టు. నిద్ర ముంచుకొస్తోంది. తొమ్మిదిన్నరకి లేపు. అప్పుడు మొహం కడుక్కొని పెసరట్టు తింటాను”, అన్నాడు మెరుపు.

“వస్తున్నానని ముందే కబురు పంపి ఉంటే రాజమండ్రి పెసరట్టుకేం కర్మ, ఏలూరు మినపట్టులో బిర్యానీ రోల్ చేసి తగలెట్టేదాన్ని. సరేలే ఓ కునుకు తీసి లే, ఏదో ఒకటి చేసి అఘోరిస్తాను.”

“అదేమిటమ్మా అలా అంటావు. మొన్ననే కదా నీకు వాట్సాప్ లో కబురు పంపాను, చూడలేదా?”

“ఆర్నెల్ల క్రితం మీసాల సుబ్బయ్య గారి కొడుకు ద్వారా నువ్వు పంపిన ఆ సెల్ఫోను వాడ్డం ఎలానో తెలియక మీ నాన్నని అడిగా. తనకీ తెలియదని, ఎవర్నైనా అడిగి తెలుసుకొంటానని చెప్పి తీసుకు వెళ్ళి, దారిలో ఎవరో జేబుకొట్టేశారనీ, సెల్ఫోన్ పోయిందనీ ఏడుపు మొహంతో తిరిగి వచ్చారు. కుప్ప నూర్పులకని రెండురోజులుగా పొలంలోనే మకాం పెట్టారు. మధ్యాహ్నం కారియర్

తో భోజనం పట్టుకెళ్లి ఫోన్ ఎలాపోయిందని నిలదీయ్యి."

"చాలా చిత్రంగా ఉందే! నీతో రోజు విడిచి రోజూ మాట్లాడుతున్నానే! నువ్వు సమాధానాలు చెబ్తూనే ఉన్నావే! పంపిన వెంటనే పోయిందంటున్నావ్! సరేలే మనదేశంలోనే ఇబ్బడిముబ్బడిగా ముంచెత్తుతున్న సెల్ ఫోనుల్లో మేలురకం చూసి నీకు కొనిపెడ్తాను. ఎలా వాడాలో దగ్గరుండి చెబ్తాను. నేనిక కాస్సేపు పడుకొని లేస్తాకాని, పెసరట్టు సంగతి చూడు." అని విజ్జూ సోఫాలోనే పడుకొండిపోయాడు.

విజ్జు తల్లి అక్కణ్ణుంచి కదిలింది. పెరట్లోకి పోయి పక్కింటి పిట్టగోడదగ్గర నిల్చుని, వాళ్ళ పెరట్లో అరుగు మీదకూర్చుని పిండి రుబ్బుతోన్న పేరమ్మని పలకరిస్తూ,"వదినా, యివ్వాళ ఇంత పెందరాళే లేచి పిండి రుబ్బుతున్నావ్? ఎవరైనా బంధువులు కానీ వస్తున్నారా?"

"బంధువులూ, సైంధవులూ ఎవరూ కాదు. మా అమ్మాయి, నలుగురు స్నేహితురాళ్లెతో కలిసి ఇవ్వాళ వస్తున్నాననీ వాళ్ళకి పెసరట్టు చేయమని నిన్నవాళ్ళ హాస్టల్ నుంచి ఫోన్ చేసింది. నిన్నరాత్రి కిలో పెసలు నానబెట్టాను. అరగంట క్రితం ఫోన్ మోగితే నిద్రలేచి ఫోన్ ఎత్తాను. అమ్మాయే,'అమ్మా సారీ! మ హాస్టల్ వార్డెన్ వాళ్ళమ్మాయి ఆస్ట్రేలియా నుంచి వస్తోందనీ, అందుచేత మేమందరమూ కలిసి వార్డెన్ గారి ఇంట్లో సరదాగా కాలం గడపాలనీ, అందరం తలో పావు కిలో స్వీటూ, కోలా టిన్నూ తీసుకు రావాలనీ, మేము ఊరు వదిలి వెళ్లకూడదని ఆజ్ఞాపిస్తూ కసి తీర్చుకొంది!' అని వార్త పగల కొట్టింది."

"అయ్యో అలాగా?ఓ పని చెయ్యి. నానబెట్టిన పెసలు ఇంకా ఉంటే నాకివ్వు. నీకు కిలో పెసల ధరా ఇచ్చేస్తాను. మావాడు ఏ కబురూ చెప్పకుండా ఈ తెల్లవారు ఝామున అమెరికానుంచి ఊడి పడ్డాడు. రాగానే అమ్మా పెసరట్టు చెయ్యి అని అడిగాడు. కాగల కార్యం గంధర్వులే తీరుస్తారని అంటారుకదా?నీ కూతురి వార్డెన్ ఆ పనే చేసింది."

"ఇప్పటికే ఓ రెండు గుప్పెళ్ళు రుబ్బేశాను. ఆ రుబ్బిన పిండీ, మిగిలిన పెసల్నీ తీసుకుపో. కంగారేమీ లేదు. అలాగే ఉండు", అంటూ పేరమ్మ లేచి గోడ దగ్గరగా వచ్చి రెండు గిన్నెల్ని అందించింది. విజ్జూ తల్లి వీరమ్మ వాటినందుకొని వెళ్లబోతోంటే, "ఒక్కమాట ఏమీ అనుకోకు. నీ అన్నయ్యగారికి పెసరట్లంటే చాలా ఇష్టం. నువ్వు వేసినప్పుడు ఓ నాలుగు పెసరట్లు ఓ పళ్ళెంలో బాగా నూనె వేసి కాల్చి యివ్వు. నువ్వు పెసలేమీ తిరిగి ఇవ్వనక్ఖర్లేదు."

"దానికేం భాగ్యం. పెసరట్లు పెనం మీదనుంచి నేరుగా నోట్లోకి వెళ్లిపోవాలి. ఏమాత్రం చల్లారినా బావుండవు. నువ్వూ అన్నయ్యగారూ ఎనిమిదింటికల్లా మా ఇంటికి వచ్చేయండి," అంది వీరమ్మ.

పక్కింటి పేరమ్మా, అవిడ భర్త పేరయ్యాలు సరిగా ఎనిమిదింటికి వచ్చి కూర్చున్నారు. వీరమ్మ హాల్లోకి వెళ్ళి, "వదినా నువ్వు లోపలికి వచ్చికాస్త అల్లం, పచ్చి మిరపకాయాల్ని తరిగిపెట్టు," అని, "విజ్జూ, పేరయ్య అంకుల్ వచ్చారు లే! మొహం కడుక్కొని వచ్చేస్తే మీ ఇద్దరికీ వేడివేడిగా పెసరట్లు వేస్తాను. లే మరి" అంటూ కొడుకుని కుదిపి లేపింది.

మెరుపు ఒక్క ఉదుటున లేచి, ఎదురుగా కూర్చుని ఉన్న పేరయ్య గారి,కి ఓ నమస్కార బాణం విసిరి లోపలికి పరుగు తీశాడు. అయిదు నిముషాలలో మెరుపు వచ్చి పేరయ్యగారి పక్కన కూర్చుని, "అమ్మా, మేమిద్దరం తయారుగా ఉన్నాం. ఇక ఆలశ్యం మీదే !" అని గట్టిగా అరిచాడు. వాళ్ళిద్దరూ మొదటి అట్టు తినేలోగా, మెరుపు వీరయ్యగారు లోపలికి వచ్చి, "ప్రయాణం సుఖంగా జరిగిందా? నువ్వొస్తున్నావని తెలియగానే ఆగలేక పనులన్నీ వదిలి వచ్చాను. నేనుకూడా వచ్చానని అమ్మతో చెప్పి, పెసరట్టు నాకూ తీసుకురా," అని కొడుకుని ముందుగా పలకరించి తర్వాత పని చెప్పాడు.

ముగ్గురూ ఒకరితర్వాత మరొకరు వేడివేడిగా ఉప్మా పెసరట్లు లాగిస్తోంటే వీరమ్మ రాబోయే ఉపద్రవాన్ని గ్రహించి నాలుగో పెసరట్టు సైజు మద్రాసు అప్పడాలంత చిన్నవిగా వేసింది. మెరుపులిద్దరూ సంకేత సందేశాన్ని గ్రహించి బ్రేవ్ మని తేన్చారు. పేరయ్య

కూడా సంగతి గ్రహించి ఇంకో రెండు లాగిద్దామన్న నాలుకని అదుపులో ఉంచుకొని నీళ్ళ గ్లాసందుకొన్నాడు. ఆడంగులిద్దరూ రెండేసి అట్లు లాగించేసరికి పిండి గిన్నె నిండుకొంది. అటుపైన అందరూ కాఫీలు తాగిన తర్వాత వాకిట్లో సమావేశమైయ్యారు.

"యిప్పుడు అమెరికా కబుర్లు చెప్పవయ్యా అల్లుడూ!" అన్నాడు పేరయ్య.

"అక్కడ సామాన్యులు అనవసరంగా రాజకీయాల జోలికి పోయి సమయాన్ని వృథా చేసుకోరు. ఆఫీసులో క్రమశిక్షణతో పనిచేసి, ఇంటికి రాగానే తిరుగుళ్లమీదా, తిండిమీదా ధ్యాస పెడ్తారు. ఆడవారు వంటింటి కుందేళ్లలా ఉండరు. అధికశాతం శీతలీకరణ పచన పదార్థాలని వేడిచేసి తినడమే."

"నాన్నగారూ, మీరిక్కడున్నారా? తలుపులు బార్లా తెరిచి ఉన్నాయి. ఎక్కడ చూసినా అమ్మ కూడా కనబడలేదు. పెరట్లోకి వెడ్తే ఈ ఇంటినుంచి పెసరట్లవాసన గుమ్మున వేసింది. పరుగెత్తుకొంటూ వచ్చాను," అంటూ పెరయ్యా పేరమ్మల కూతురు పంకజం వగురుస్తూ అంది.

కూతురిమాట విని పేరమ్మ వంట గదిలోంచి బయటకి వచ్చింది. "అదేవిటే, యివ్వాళ రా నన్నావు కదా నీ స్నేహితురాళ్ళు కూడా వచ్చారా?"

"నిన్న సాయంత్రం మా బృందం అయిదుగురం 'తెలుగు మధురాలు' దుకాణం లో పావు కిలోమీటరు వరుసలో నిల్చుని తర్వాతనే లోపలికి అడుగు పెట్టగలిగాం. తరుణి తాపేశ్వరం కాజా, కమల కాకినాడ కోటయ్య కాజా, పద్మ పెద్దాపురం పాలకోవా, అమల ఆత్రేయపురం సూపర్ డీలక్స్ పూతరేకులు, నేను పుల్లయ్య తయారీ బెల్లం జీడిపప్పు అరకిలో చొప్పున కొని మొత్తం అయిన ఖర్చుని అయిదుగురం సమంగా పంచుకొన్నామ్. ఏదీ అరకిలో 350 కి తగ్గి లేదు. ఇవ్వాళ ఉదయం ఏడింటికే అందరం వార్డెన్ ఇంటికి వెళ్ళాం. ఇచ్చిన మిఠాయిలన్నీఆబగా అందుకొని లోపల ఫ్రిజ్ లో పెట్టి, తియ తియ్యగా నవ్వుతూ, "సారీ! నిన్నరాత్రి ఏడింటికి మా అమ్మాయి విమానాశ్రయంనుంచి నేరుగా వాళ్ళ స్నేహితురాలి బలవంతం మీద వాళ్ళ ఇంటికి వెళ్లిపోయిందట. రెండురోజుల తర్వాత వస్తానంది. మీరు మీ ఊళ్ళకి వెడ్తానన్నారు కదా. సంతోషంగా వెళ్ళి రండి." అని గూబ పగలగొట్టే వార్త చెప్పింది. సరే నువ్వు మేము వస్తామనుకొని పెసరట్లు వేసి ఏర్పాట్లు పూర్తి చేసి ఉంటావని టాక్సీ చేసుకొని మరో అయిదువందలు తగలెట్టి పరుగు పరుగున వచ్చాం. ఏం జరిగిందో ఊహించడం కష్టం కాదు."

"మీకు తెలుసునో తెలియదో కాని మీ హాస్టల్ వార్డెన్ ఇలా బురిడీలు కొట్టిస్తూ ఉంటుంది. సారీ పంకజం! ఓ పని చెయ్యి. ఇక్కడ గున్నయ్య పాక హోటలుంది కదా. అక్కడి పెసరట్ల మజా నీకు తెలియంది కాదు. వాళ్ళని వెంటనే ఇక్కడికి తీసుకురా. అందరం కలిసి అక్కడికి పోదాం. బిల్లు నాది" అన్నాడు మెరుపు.

"విజ్జూ! ఇక్కడ తిన్నది చాలక మళ్ళీ గున్నయ్య పాక హోటలుకి దారి తీశావంటే గున్నమ్మ చేసిన పెసరట్లు గొంతుదాకా మింగేస్తావు. రెండురోజులు భోజనం చెయ్యలేవు. పంకజం, అలా వద్దుకాని అందర్నీ ఇక్కడకే తీసుకురా. వేడివేడిగా ఉప్మా చేసి పెడ్తాను. ఇరవై నిముషాలు చాలు." అని వీరమ్మ లోపలికి దారి తీసింది. పంకజం పరుగున పోయి స్నేహితురాళ్లని తీసుకువచ్చింది. అందరికీ పరిచయం చేసింది.

వేడి వేడి ఉప్మాతింటూ వారిలో ఉన్న తరుణి మాటిమాటికి మెరుపు వైపు చూస్తూ ఆగలేక అడిగేసింది."ఇవ్వాళ ఉదయం నా ఐ పాడ్ లో నేటి వేడివేడి కబుర్లు అంటూ ఊది ఊది చెబుతున్న గంగాభవానీ "నాసానుంచి వెళ్ళగొట్టబడిన ఆంధ్రప్రదేశ్ లోని తెల్లమలిపురం వాసి అయిన ఓ భారతీయ శాస్త్రవేత్త!" అంటూ నానా హంగామా చేసింది. కొంపదీసి మీరు కానీ కాదు కదా?"

"ఏరా విజ్జూ! ఉద్యోగం ఊడగొట్టుకొని వచ్చావా?" అని వీరయ్య హుంకరించినట్లుగా అన్నాడు.

"నేను కాదు నాన్నగారూ! ఈ మధ్యన కొంతమంది నకిలీ వార్తాహరులు విమానాశ్రయాల వద్ద పడిగాపులు కాస్తున్నారనుకొంటాను. లోపల్నుంచి బయటకు రాగానే ఖద్దరు దుస్తుల్లో ఉన్న

ఓ యువకుడు స్వాగతం పలికి, 'సర్! నేను ఉదయ సందేశ్ ఛానెల్ వార్తాహరుణ్ణి. మీ రాక అమెరికా నుంచేనా?' అని అడిగాడు. అవునన్నట్టుగా తల ఊపాను. ఎందులో పని చేస్తున్నారనీ, ఇక్కడ ఏ ఊరి వార'నీ ప్రశ్నించాడు. నాసాలో పని చేస్తున్నానని, తెల్లమల్లి పురవాసిని అని చెప్పాను. 'సర్' స్కాచ్ ఏమైనా ఉందా? ఇవ్వాళ నా పుట్టిన రోజు. నాకో అర సీసా ఇస్తే మీ ఋణం తీర్చుకోలేను!' అంటూ వెంటబడ్డాడు. 'ఆమాత్రం అనుమతి ఉన్నది కాస్తా లోపలే నొక్కేశారు. ఇంక నీకెక్కడ?' అని చిరునవ్వుతూ అన్నాను. ఫలితం ఈ ఉదయపు వార్త. వాస్తవానికి అతగాడా వార్తలో పలివాళ్లని గురించి రాయాలి." అన్నాడు మెరుపు.

"తెల్లవారక మునుపే వచ్చీ రావడంతో నువ్వు టీవీ పెట్టగానే మాయమౌతున్న అమ్మవారి చీరలంటూ గంగాభవానీ వార్తలతో బాటు కిందన పరుగులు తీస్తున్న మాడు పగిలే వార్తని నేనూ చూశాను. వచ్చినవెంటనే అడిగేసి నీ మనసునీ నొప్పించడానికి మనసొప్పక దుఃఖాన్ని దిగమింగుకొన్నాను కానీ మీ నాన్నలా గదమాయించలేదు!" అంది వీరమ్మ.

"విజ్జూ మాటలు నమ్మేదెలా?" అన్నాడు వీరయ్య కాస్త గొంతు తగ్గించి.

"నాన్నగారూ అమ్మమీదొట్టు. జరిగింది నిజం. మీరు అమ్మ మీద ఒట్టేసి నిజం చెప్పండి. నేను పంపిన సెల్ ఫోన్ పోయిందని అమ్మతో చెప్పారట. మరి ప్రతిరోజూ నాతో అమ్మ గొంతుకతో మాట్లాడిందేవరు!?"

పంకజం తన పర్స్ లోంచి సెల్ ఫోన్ తీసి మధ్యనున్న బల్లమీద పెట్టి మౌనంగా దిక్కులు చూస్తూ నిల్చుంది.

"పంకజానికి సెల్ ఫోనిచ్చి, అది పోయిందని మా ఆయనగారు చెప్పారన్న మాట! బంగారంలాంటి పిల్ల పంకజాన్ని పక్కింట్లో పెట్టుకొని ఇతరత్రా సంబంధాలు వెదకడం దండగ. పేరామ్మోదినా వెంటనే ముహూర్తం పెట్టి విజ్జూకి, పంకజానికీ పెళ్లి చేసేద్దాం,"అంది వీరమ్మ.

"అలాగే కానీ, విజ్జూకి అమెరికా ఉద్యోగం పోలేదన్నసంగతి నిర్ధారణగా తెలిస్తేకానీ అడుగు వెయ్యడం ఇరుపక్షాల వారికీ మంచిది కాదు కదా?" అంది పేరమ్మ ఏ మాత్రం ననక్కుండా?

అందరూ విజ్జూ వైపు చూడసాగారు. విజ్జూ మెరుపు వేగంతో లేచి తన గదిలోకి పోయి తలుపు ధడేల్మని మూశాడు. పంకజం తల్లి వైపు గుర్రుగా చూడసాగింది.

యిప్పుడే పగిలబోయే వార్త .......? ఏమై ఉంటుదబ్బా?!

***

---

# పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు

(20 వ పేజీ తరువాయి)

సమయంలో,

''అవంతికాయాం విహితావతారం ముక్తి ప్రదానాయ చ సజ్జనానామ్। అకాల మృత్యోః పరిరక్షణార్థం వందే మహాకాల మహా సురేశమ్॥''

అనే శ్లోకాన్ని పఠించడం వల్ల అన్ని గ్రహ దోషాల నుండి, బాధల నుండి విముక్తి పొందవచ్చు.

ముగింపు: ఆకాశంలో తారకేశ్వర లింగం, పాతాళంలో హటకేశ్వర లింగం, మానవ లోకంలో మహాకాల లింగం బ్రహ్మాది దేవతలందరికీ పూజనీయం. ఇంతటి మహిమాన్వితమైన మహాకాల లింగాన్ని దర్శించిన దారిద్ర్యం, దుఃఖం, భయం నశిస్తాయి. ఎంతటి గండాలైన తొలగిపోవును. అకాల మృత్యు భయం ఉండదు. ఉజ్జయినీ క్షేత్రంలోని మహాకాళేశ్వరుని స్మరించినా అదే ఫలితం లభిస్తుందని అంటారు. సందేహం లేదు.

**ఓంనమశ్శివాయ .....**

(సశేషం)

# వార్తా విశేషాలు

**భారీ వర్షాల వల్ల ◌ భద్రాద్రి జిల్లాల్లో ◌గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి ◌**

**తెలంగాణలో భారీ వర్షాలతో ప్రాజెక్టులకు వరద వచ్చి చేరడంతో, నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. జలాశయం ఇన్ ఫ్లో 19686 , ఔట్ ఫ్లో 18, 227 క్యూసెక్కులుగా నమోదైంది. జలాశయం నీటి మట్టం 700 అడుగులు కాగా ... ప్రస్తుతం 690. 875 అడుగులు ఉంది .**



**కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ లోకి 385 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి**



నీటి మట్టం 1405 అడుగులు కాగా .. ప్రస్తుత నీటి మట్టం 1387 అడుగులుగా  నమోదైంది . భద్రా-



చలం  వద్ద గోదావరి నీటి మట్టం 38 అడుగుల వద్ద కొనసాగుతుండగా, అది సాయంత్రం వరకు 40 అడుగులు చేరే  అవకాశం ఉందని యంత్రాజ్ఞమ్ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు . ఉపరితల గనుల్లోకి  వర్షం చేరడంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ములుగు జిల్లాలో జాతీయ రహదారి పైకి గోదావరి వరద నీరు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడి గడ్డ బ్యారేజ్ కి 4.క్యూసెక్కుల



లక్షల నీరు వచ్చి చేరుతోంది. అందువా 85 గేట్లు ఎత్తి వరదను వదులుతున్నారు. భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో, త్రివేణి సంగమం వద్ద జలకళ సంతరించుకుంది.

## సౌర విద్యుత్ అందించడమే లక్ష్యంగా 'ప్రధాన మంత్రి '

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత సౌర విద్యుత్ అందించడ-మే లక్ష్యంగా 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ ' పథకానికి శ్రీకారం చుట్టింది. సామాన్య



పౌరుడిపై విద్యుత్ భారం, వాతావరణ కాలుష్యం తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందిం-చింది. ఇందుకోసం పెద్ద ఎత్తున రాయితీ సైతం కల్పిస్తోంది. మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే, 25 కల్లా కాల పరిమితి తో విద్యుత్ చార్జీలనుంచి ఉప-శమనం పొంద వచ్చని, వినియోగానికి మించి విద్యుత్ ఉత్పత్తి జరిగితే, నెట్ మీటరింగ్ విధానంలో ఒక్కో యూనిట్ కు విద్యుత్ శాఖ రూ 4. 17 చెల్లించి, కొనుగోలు చేస్తుందని, తద్వారా ఆదాయం పెం-పొందించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. రాయితీలు :

యూనిట్ కు అయ్యే ఖర్చు లబ్ధిదారులు చెల్లించాలి. దీని కింద అందించే రాయితీ నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, బ్యాకుల నుంచి భారీ రాయితీలు, ఋణాలు పొందవచ్చని అధికారులు చెబుతున్నారు. ఉదాహరణకు కిలోవాట్ (నెలకు 120 యూనిట్ల వినియోగం) విద్యుత్ పొందాలనుకునే

వినియోగదారులు రూ 55 వేలు చెల్లిస్తే, రూ 30వేల  రాయితీ, 2 కిలో వాట్లకు రూ లక్ష చెల్లిస్తే,  రూ 60 వేల  రాయితీ, 3 కిలో వాట్లకు రూ 1. లక్షలకు గాను రూ 1. 40 లక్షలకు గాను రూ 78 వేల  రాయితీ అందుతుంది.  ఆన్ లైన్ లో దరఖాస్తులు  ఈ విధంగా చేసుకోవాలి :

ఆన్లైన్ లో htpp: // www. pmsuryaghar. gov. ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ--మెయిల్ ఐడీ, విద్యుత్ కనెక్షన్, చరవాణి నెంబర్లతో  రిజిస్ట్రేషన్ చేయాలి. సర్వీస్ నంబరు, మొబైల్ నంబరు తో లాగిన్  అయ్యిరూఫ్ టాప్ సోలార్ ప్లాంటు  కోసం దరఖాస్తు చేసుకోవాలి. గతంలో ఉపయోగించిన విద్యుత్ వివరాలు నమోదు చేయాలి. విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుడి  చిరునామాకు వచ్చి అన్ని వివరాలు సేకరించడమే  కాక, గుత్తేదారులకు ఈ వివరాలు అందిస్తారు. నిర్ణీత రుసుము చెల్లిస్తే, గుత్తేదారు సౌర పలకలు, ప్యానల్ బోర్డులు  బిగిస్తారు. విద్యుత్ కార్యాలయంలో దరఖాస్తు చేసిన తర్వాత నెట్ మీటరింగ్ బిగిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం రాయితీ సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు .




◌ఉజ్జయిని మహాకాళి ◌అమ్మవారిని ◌దర్శించుకున్న ◌ సీఎం రేవంత్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి  అమ్మవారిని  దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సికింద్రాబాద్ లో ఉజ్జయిని అమ్మవారి బోనాలు ఘనంగా సాగుతున్నాయి. ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ  వెల్లి  విరిస్తోంది.

---

ఎడతెరిపి లేని వాన --- హుస్సేన్ సాగర్ జలాశయానికి పోటెత్తుతున్న వరద

వరద నీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దాంతో  మారియట్ హోటల్ వద్ద సందడి



వాతావరణం నెలకొంది. భారీగా దిగువకు దూకుతున్న నీటిని చూసేందుకు స్థానికులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. నీటి మట్టం (ఎఫ్ టీ ఎల్ )514.75 మీటర్లు కాగా ప్రస్తుతం 513. మీటర్ల నీటిమట్టం నమోదైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాగాల మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున దిగువన ఉండే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలను జీహెచ్ ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు .

---

## కేంద్ర బడ్జెట్ లో మన తెలంగాణ వాటా ఇంతేనా??..

కేంద్ర బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వం భారీ ఆశలు పెట్టుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ప్రాజెక్టులతో పాటు కొత్తగా మరికొన్నింటికి సైతం నిధులు ఇవ్వాలని ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈసారైనా నిధులు ఆశించిన స్థాయిలో దక్కుతాయని ఎదురుచూసింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్ ను ఖరారు చేయాలని, గత మూడేళ్ళుగా కేంద్రం నుంచి గ్రాంట్లు పద్దు కింద స్థాయిలో నిధులు రాక తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇటీవల ప్రధానికి రేవంత్ రెడ్డి విన్నవించారు. కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిలో నిధులను కేటాయించాలి. కానీ తెలంగాణకు ఆ విధంగా రావడంలేదు. 2023--24 బడ్జెట్ లో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రాయో జిత పథకాల కింద రూ 4. 60 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయగా తెలంగాణకు 1.4 %. అంటే రూ 6577 కోట్లు మాత్రమే వచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ తెలిపింది. అయితే లెక్క ప్రకారం 3%కింద దాదాపు ఋ 14 వేల కోట్లు రావాలని అంచనా. గత ఏడాది రాష్ట్ర బడ్జెట్ లో కేంద్రం నుంచి గ్రాంట్లుగా రూ 41,259 కోట్లు వస్తాయని రాష్ట్రం అంచనా వేసింది. చివరికి రూ 9, 729 కోట్లు మాత్రమే రావడంతో అంచనాలు వేసినట్లుగా వివిధ శాఖల్లో నిధులు ఖర్చు చేయలేకపోయింది. కేంద్రం మద్దత్తుతో రాష్ట్రంలో స్థాపించాల్సిన వివిధ ప్రాజెక్టులు, సంస్థలపై తెలంగాణ ఒక జాబితాను రూపొందించింది. కేంద్రం నుండి వచ్చే నిధుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం వీటిని ప్రారంభించాలని అలోచించింది. ఆ జాబితాలో ముఖ్యమైన కొన్ని అంశాలు .. ఖమ్మం జిల్లాలో స్టీల్ ప్లాంటు స్థాపన కాజీపేటలో రైల్వే కోచ్ ఫాక్టరీ ఏర్పాటుతో పాటు కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, ఆధునికీకరణ, డబ్లింగ్ వంటివి పాలమూరు

--- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు, హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ ఆర్ ఆర్ ) కి చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం, మూసీ రివర్ అర్బన్ ఫ్రంట్ ప్రాజెక్టుకు సాయం, రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే పథకానికి అండదండలు, హైదరాబాద్ సమీపంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ ప్రాజెక్టుకు సమ్మతి .. ఈ విధంగా ఎన్నెన్నో ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రావలసిన గ్రాంట్లు అంచనాల కన్నా చాలా తక్కువ రావడంతో తెలంగాణా ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేయలేక పోయింది . ఈ సంవత్సరం కూడా మొండి చేయే చూపించింది కేంద్రం.


---



స్మితా సబర్వాల్ ఫిజికల్లీ ఫిట్ ... కానీ మెంటల్లీ అన్ ఫిట్ --- సీ ఎస్ బీ ఐఏఎస్ అకాడమీ

చీఫ్ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ పోస్ట్ దివ్యాంగులను ఆందోళనకు గురిచేస్తోందని, సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్ట్ ప్రభుత్వ ఆలోచనా? సొంత ఆలోచనా? అని సీఎస్ బీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ బాల లత ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కారు తొలి ఉద్యోగం దివ్యాంగురాలికే ఇచ్చారు. దివ్యాంగులను దూరం పెట్టమని స్మిత చెబుతున్నారు. దివ్యాంగులపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం చట్ట రీత్యా నేరం. స్మితా సబర్వాల్ .. మీరు రాజీనామా చేసి రండి. ఇద్దరం మళ్ళీ పరీక్ష రాద్దాం. మనిద్దరిలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో! చూద్దాం ఆమె ఫిజికల్లీ ఫిట్ .. మెంటల్లీ అన్ ఫిట్ 24 గంటల్లో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి లేదంటే జైపాల్ రెడ్డి స్మృతి వనం దగ్గర నిరవధిక నిరాహార దీక్ష చేస్తాం. ఆమెపై సీఎం రేవంత్ రెడ్డి సీఎస్ శాంతి కుమారి తగిన చర్యలు తీసుకోవాలి అని బాలలత డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ కూనంనేని సాంబశివరావు ట్వీట్ గురించి బడ్జెట్ సభలో ప్రస్తావిస్తూ , దివ్యాంగులను అవమానించేలా వ్యాఖ్యానించడాన్ని ఖండించారు.

---



డాక్టర్ నాగేశ్వర రెడ్డి కి ప్రతిష్టాత్మక కెప్టెన్ చైర్ పురస్కారం --

హైదరాబాద్ లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ ) ఛైర్మన్ డా. డి. నాగేశ్వరరెడ్డి కి అమెరికాలోని విఖ్యాత జాన్స్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయం నుంచి ప్రతిష్టాత్మకమైన కెప్టెన్ చైర్ పురస్కారం దక్కింది. గ్యాస్ట్రో ఎంటరాలజి రంగంలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా 'కెప్టెన్ చైర్' ను ఆయనకు బహుకరించారు. జాన్స్ హాప్కిన్స్ విశ్వ విద్యాలయ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ అన్నేమేరి లెనన్ ఆదివారం ఏఐజీ లో ఈ పురస్కారాన్ని అందజే-

శారు. వైద్య వృత్తి , వైద్య విద్య రంగాల్లో ఆయన చేసిన నిరంతర కృషికి ఇది సాక్ష్యం అని ప్రొఫెసర్ లెనిన్ అన్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజి రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఆయన ప్రదర్శించిన నిరంతర కృషి ప్రపంచ వ్యాప్తంగా వైద్య వృత్తిని ప్రభావితం చేసిందని ప్రస్తుతించారు. ఈ పురస్కారానికి ఎంతో చారిత్రిక ప్రాధాన్యత ఉంది. 1874 లో జాన్స్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుల్లో ఒకరైన సర్ విలియం ఆస్లర్ వైద్య విద్య, వైద్య వృత్తి లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. ఈ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి 'కెప్టెన్స్ చైర్ పేరుతో ఈ కుర్చీని బహుకరించే సాంప్రదాయాన్ని ఆస్లర్ నెలకొల్పారు . మొత్తం వైద్య రంగం మీద వారి విజయాలు శాశ్వత ప్రభావాన్ని చూపాయని గుర్తించి ఇచ్చే గౌరవం , సన్మానాలు చిహ్నామే ఈ పురస్కారం.

---

## ఐటీ పరిశ్రమలే ఒత్తిడి తెస్తున్నాయి ---కర్ణాటక మంత్రి

రోజుకు 14 గంటల పని ఐటీ రంగంలో పని చేసే ఉద్యోగుల పని గంటలు పెంచాలనే ప్రతిపాదన కర్ణాటకలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో దీనిపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోశ్ లాడ్ సోమవారం స్పందించారు. పనిగంటలు పెంచాలంటూ ఐటీ పరిశ్రమలే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయని వెల్లడించారు. దీంతో ఉద్యోగుల పని వేళలను పెంచాలని నిర్ణయించింది ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే కాదు, సమయాన్ని పెంచాలంటూ ఐటీ పరిశ్రమలే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ కారణంగానే ఆ బిల్లు తీర్మానానికి వచ్చింది. ప్రస్తుతం ఈ అం శంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. కానీ దీనిపై పారిశ్రామిక వేత్తలు చర్చ జరపాల్సి ఉంది. ప్రజలు కూడా దీనిపై అభిప్రాయాన్ని పంచుకోవాలి అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అని విలేకరుల సమావేశంలో మంత్రి తెలిపారు.

---

## ట్రంప్ ను ఓడించడమే లక్ష్యం -- కమలాహారిస్



డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి నామినీగా తనకు మద్దత్తు పలికినందుకు జోబైడెన్ కు కమలాహారిస్ ధన్యవాదాలు తెలిపారు. రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్, ఆయన అతివాద ప్రాజెక్ట్2025 అజెండాను ఓడించడం కోసం దేశాన్ని ఏకం చేయడమే ఇప్పుడు తమ ముందున్న లక్ష్యమని ప్రకటించారు. అమెరికా అధ్యక్ష రేసు నుంచి డెమొక్రటిక్ అభ్యర్థి జో బైడెన్ వైదొలగిడం జరిగింది కదా! ఆయన అభ్యర్థిత్వమై ఇటీవల సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో పాటు ట్రంప్ తో జరిగిన చర్చల్లో ఘోర వైఫల్యం చెందడంతో వైదొలగక తప్పలేదు. దీంతో పార్టీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా తాను పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ఆదివారం బైడెన్ ప్ర-



కటించారు. ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కు కృతజ్ఞతలు చెప్పారు, ఆమె అభ్యర్థిత్వానికి మద్దత్తు పలికారు.

కమలా హారిస్ అమెరికా తొలి మహిళా ఉపాధ్యక్షురాలు. మొదటి నల్ల జాతి, దక్షిణాసియా సంతతికి చెందిన తొలి వైస్ ప్రెసిడెంట్ కూడా ఆమె. అధ్యక్షుడి ఆమోదం పొందడం నేను గౌరవంగా భావిస్తున్నాను. ఈ నామినేషన్ ను సాధించి గెలవడమే నా ఉదేశ్యం అని కమలాహారిస్ అన్నారు. అధ్యక్ష అభ్యర్ధిత్వ రేసులో డెమోక్రాట్ల లో పలువురి పేర్లు తెరపైకి వస్తున్నాయి. బైడెన్ మద్దత్తు ఉండడం, ఇక్కడ కమలాహారిస్ కు కలిసొచ్చే అంశం. అయినా .. వచ్చే నెల షికాగో లో జరిగే డెమోక్రటిక్ జాతీయ సదస్సులో పార్టీ ప్రతినిధులఆమోదంపొందాలి.



'దేశ అధ్యక్షుడిగా అద్భుతమైన సేవలు అందించిన బైడెన్ కు అమెరికా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దశాబ్దాల పాటు దేశానికి సేవలు అందించిన ఆయనకు ధన్యవాదాలు. నిజాయితీ, చిత్త శుద్ధి, సహృదయం .. ఇలాంటి లక్షణాలన్నీ ఆయనలో చూసాను. ఆయన ఎప్పుడూ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారు ఏడాది కాలంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న. ఎన్నికలో ఎవరివైపు ఉండాలో ప్రజలకు వివరిస్తున్నా. రాబోయే కొన్ని వారాల పాటు అదే చేస్తా. ఆయన ప్రాజెక్టు 2025 ను ఓడించేలా ఈ దేశాన్ని ఏకం చేసేందుకు సర్వ శక్తులూ ఒడ్డుతా .. ఎన్నికలకు ఇంకా 107 రోజులు ఉన్నాయి. మనందరం కలిసి పోరాడుదాం . అప్పుడే ఖచ్చితంగా గెలుస్తాం' అని కమలా హారిస్ అన్నారు.

◌కమలా హారిస్ ను ఓడించడం సులభం ---ట్రంప్

దేశ చరిత్రలో అత్యంత చెత్త అధ్యక్షుడు బైడెన్ అని డెమొక్రటిక్ పార్టీ నామినీగా బైడెన్ వైదొలగిన అనంతరం రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ వ్యాఖ్యానించారు. డెమోక్రటిక్ నామినీగా బైడెన్ వైదొలగిన అనంతరం ఆయన స్పందించారు. కమలా హారిస్ అధ్యక్ష అభ్యర్థి అయితే తాను మరింత సులభంగా ఓడిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి జో బైడెన్ తగిన వ్యక్తి కాదు. ఆ హోదాలో పనిచేసే అర్హత ఆయనకు ఏనాడు లేదు. అతను కేవలం అబద్దాలు, తప్పుడు సమాచార వ్యాప్తి ద్వారా అధ్యక్ష పదవి పొందారని, మీడియా, వైద్యులు సహా చుట్టూ ఉన్న అందరికీ ఆయన అధ్యక్ష హోదాలో ఉండడానికి అర్హుడు కాదని తెలుసు. ఆయన పాలన వల్ల మనం భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోబోతున్నాం అని, వాటిని వీలైనంత త్వరగా చక్కబెడదాం అని ట్రంప్అన్నారు. బైడెన్ కంటే కమలా హారిస్ ను ఓడించడం ఇంకా సులభం అని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు .

---



◌హైదరాబాద్ కు ఎవరు వచ్చినా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం

హైదరాబాద్ లోని గోపన్న పల్లి ఫ్లై-ఓవర్ ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఒక కిలోమీటరు పొడవున్న ఈ 'Y' షేప్ ఫ్లై ఓవర్ 28.5 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి, తదితరులు లు పాల్గొన్నారు .

గోపన్నపల్లి ఫ్లై ఓవర్ ద్వారా శేరి రిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిది అని, హైదరాబాద్ అభివృద్ధికి హైడ్రా వ్యవస్థను తీసుకు వస్తున్నాం అని, గోపన్న పల్లిలో రూ. 100 కోట్లు పలుకుతోందని, ఇక్కడకి వచ్చిన ఐటి, ఫార్మా సంస్థల వాళ్ళ భూమి పెరిగిందని సీఎం అన్నారు.

---



తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ ఆరోగ్యం

తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆందోళన ...

మద్యం కేసులో అరెస్టయి, ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న అప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ క్రేజీవాల్ ఆరోగ్యంపై 'ఇండియా కూటమి ' ఆందోళన వ్యక్తం చేసింది. ఆయన ఆరోగ్యం విషయంలో అధికార వర్గాల వైఖరిపై త్వరలో ఢిల్లీ లో నిరసన లకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని ఆప్ జులై 26 గురువారం వెల్లడించింది. జూలై 30 న పార్టీల ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతామని ఆప్ ప్రకటించింది. కేంద్రంలో భాజపా కేజ్రీవాల్ హత్యకు కుట్ర పన్నుతోందని మరోసారి ఆరోపించింది.

# తెలుగు సాహిత్య చరిత్ర



తుమ్మూరి రాంమోహనరావు

సాహిత్యం అనే పదానికి “సహితస్య భావహ సాహిత్యం అని హితేనా సహితం సాహిత్యం“ అని నిర్వచనాలు ఉన్నాయి అంటే హితమును కూర్చున్నది కూడినది సాహిత్యము అని అర్థం హితము అంటే మంచి కనుక సాహిత్యం సామాజానికి మంచి చేకూర్చేదిగా ఉంటుందని ఉండాలని తెలుసుకోవాలి.

మనం చదువుకునే తెలుగు పాఠ్య పుస్తకాల్లో ఒక్కో తరగతిలో ఒక్కొక్క కొత్త విషయాన్ని తెలుసుకుంటూ, చదువు కుంటూ రావడం గమనించవచ్చు. శిశు తరగ తి నుండి నాలుగు ఐదు తరగతుల దాకా అక్షరాల పరిచయం గుణింతాలు, పదాలు,చిన్నచిన్న వాక్యాలు, పాటలు, గేయాలు,పొడుపు కథలు,సామెతలు, పద్యాలు క్రమంగా నేర్చుకుంటాం. తరగతి పెరిగిన కొద్దీ చదివే విషయాల్లో మార్పు వస్తుంది. కొందరు మహనీయుల జీవిత చరిత్రలు,కొన్ని సంఘటనలకు సంబం ధించిన వ్యాసాలు,కొన్ని కథలు, ప్రసిద్ధ కవుల పద్యాలు,గేయాలు పాఠాలుగా చదువు కుంటాం.ఇవి కేవలం భాష పరిచయానికి మాత్రమే.

పద్యం,గద్యం,గేయం,గీతం,-కీర్తన, భజన,కథ, నవల,నాటకం-,యక్షగానం, హరికథ,బుర్రకథ, ఇలా సాహిత్యంలో అనేక ప్రక్రియలు ఉంటాయి.ఈ ప్రక్రియలన్నీ తెలుగు భాషలో ఎలా ఒక్కొక్కటి ప్రసిద్ధమయ్యాయి,వాటిని రాసిన కవులు, వాగ్గేయ కారులు, రచయితలు ఏ ఏ కాలాలలో ఏమి రాశారో తెలుసుకోవడమే తెలుగు సాహిత్య చరిత్ర క్రిందికి వస్తుంది.


చరిత్ర అంటేనే కాలానికి సంబంధించింది కనుక తెలుగు సాహిత్య చరిత్రను ఆంధ్ర మహాభారత రచన మొదలు పెట్టి ఆదికవిగా పిలువబడు తున్న నన్నయ దగ్గర మొదలు పెట్టుకుంటే నన్నయకు పూర్వం తెలుగు సాహిత్య స్థితిగతులు, నన్నయ తర్వాతికాలపు సాహిత్యపు తీరు తెన్నులు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

అయితే తెలుగు సాహిత్య చరిత్ర గురించి తెలుకోబోయే ముందు తెలుగు జాతి చరిత్ర గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే జాతి లేనిదే భాష లేదు. భాష లేనిదే సాహిత్యము ,సాహిత్య చరిత్ర ఉండవు. కనుక ముందు తెలుగు జాతి చరిత్రను కొద్దిగా తెలుసుకోవాలి.

ప్రస్తుతము అమలులో ఉన్న కాలమానం క్రీస్తుశకంపై లేదా సామాన్య శకము.దాని ఆధారంగా చరిత్ర పుటల్లోకి వెళ్దాం.తెలుగు జాతికి మూలపురుషులు శాతవాహనులు. క్రీస్తుపూర్వం 200 నుండి క్రీస్తుశకం 200 అంటే దాదాపు 400 సంవత్సరాలు ఇప్పుడు రెండు రాష్ట్రాలుగా ఉన్న తెలుగు నేల శాత వాహనుల ఏలుబడిలో ఉంది. శాతవాహనుల రాజులలో 17 వ వాడైన హాల చక్రవర్తి గాథాసప్తశతి అనే ప్రాకృత గ్రంథం ఒకటి సంకలనం చేసాడు.అంటే ఆయన కాలానికి చెందిన అనేక మంది కవుల కవితలను లేదా గాథలను ఒకేచోట చేర్చి గ్రంథంగా సమకూర్చాడు. ఆ గాథలను రచించిన కొందరు ఆంధ్రులై యుండడం వల్లనేమో అందులో కొన్ని తెలుగు పదాలు కనిపిస్తున్నాయి అది మరాఠీ ప్రాకృతమైనా అందులో -అత్తా,పాడి, పొట్ట, పిలుఅ (పిల్ల), కరణి, బోణ్డీ (పంది), మోడి, కులు ఇచ్చి ఊణ వంటి కొన్ని తెలుగు పదాలుండటం పరిశోధకులు గమనించారు. హాలుని కాలం రమారమి క్రీస్తుపూర్వం 70, 80 సంవత్సరాల ముందు కనుక అందు లోని తెలుగు పదాల ఉనికి ఆధారంగా తెలుగు భాష 2000 సంవత్సరాల క్రితమే ఉందని భావించ వచ్చు..

(సశేషం)

# గళ్ళనుడికట్టు



## ఆధారాలు - అడ్డం

1) వాల్మీకి చెప్పుంటే ఈయన వ్రాసారట

5) ఇది ఉచ్చరించిన తరవాతే ఏ పూజైనా

7)పెద్దవారికి గుడిలో దీనితో స్వాగతం చెపుతారట

10) కృతిని కృతిభర్తకి ఇది చేస్తారు

12) గొడవ, అట్నుంచి

13) అత్యాశ

15) ఇలా వణుకుతారా ?

17) మేకు, అట్నుంచి

18) చేతిగుడ్డ

19) అరటి, ఎప్పుడు సుడివేసి పెరిగింది?

23) విరాగము

25) రోజూ పొద్దున్నే లేవంగానే చదివేది

28) నశింపజేయు, అక్షరాలు అటూఇటూ

29) భీముడి ఆయుధం

31) శీతాకాలంలో ఇది కప్పుకుంటే హాయి

33) శీఘ్రముగా

34) అభిషేకానికి లింగాలు దీనితో చేస్తారు

36) మడతలు పెట్టిన కొత్త గుడ్డ

37) విలాస చేష్టలు

39) చిన్న ఎలుక

40) బురద, అట్నుంచి

41) తామర

44) ఈ చెట్టుగాలి చాలా మంచిదట

45) ఎన్నో వేలు

46) గురువారముకు శనివారము మధ్య

48) పంపకము

50) తలకు కట్టుకునే గుడ్డ

53) ఒక పద్య రకము

54) దీనికి దొండపండా ?, అట్నుంచి

56) ప్రయాణము, అట్నుంచి

57) అడవి

58) మన రాష్ట్రంలో ఒక జిల్లా

60)' ఒక కొలత( శేరులో పావు), అట్నుంచి

61) నామకరణము

63) తాబేలు

65) ఇది పోస్తే తెగ మాట్లాడతారట

66) సింగారము

69) పదహారు నుండి యాభైదాకా ఉండే ప్రాయం

71) ఆకర్షించు

72) నూతిలో చేద పడిపోతే కావలసినది

73) యోగ్యమైనది

75) వెనుకకు తిరుగు

77) తల్లి

79) సున్నితము

80) ఇలా మెరుస్తున్నాయంటాము

82) భిక్షము

85) మార్జాలము

86) ఇచ్చు

87) రానూ .. ఖర్చులు

88) జుట్టు

89) కత్తిరింపు

90) పార్వతి

91) కన్నం, అట్నుంచి

93) పూర్తి, అక్షరాలు అటూఇటూ

94) మాయాజూదం అప్పుడు ద్రౌపదికి వచ్చిన అనుమానం

96) సౌకుమార్యము

97) దురద

98) ఊదేవి, అట్నుంచి

101) ఎగరాలి ఎగరాలి ... జెండా

102) దీనికి కొట్టిన బంతి లాగా అని అంటారు

103) చెరువులో దొరికే తెల్లటి పూలు

## ఆధారాలు - నిలువు

1) మరీ ఎక్కువ స్వాతంత్ర్యము
2) మునిపత్నులు ఇవి కట్టుకుంటారట
3) అనుకూలమగు
4) తిరిగి మాట్లాడు, అట్నుంచి
6) తనయొక్క
7) దేవుడికి రోజూ చేసేది
8)ఇది గర్భవతులు రోజూపాలలో కలిపి త్రాగాలట
9) ముక్కుకి పెట్టుకునే ఆభరణం
10) ఊహ
11) చిక్కు
14) దిక్కులు, అక్షరాలు అటూఇటూ
15) ఇది దాటందే బయటకు ఎలా వెళ్ళడం
16) ఒక రకమైన గడ్డి
19) పనిచేయనివాడు
20) తటాలున, అక్షరాలు అటూఇటూ
21) మూటలు
22) భర్త, అట్నుంచి
24) ఇష్టం, అట్నుంచి
26)తలపు, అట్నుంచి
27) శివుడి ఆయుధం, అక్షరాలు అటూఇటూ
30) బలం
32) ఆనందం, అట్నుంచి
35) మోపు , అట్నుంచి
36) కట్టటానికి ఉపయోగించేది
38) ఈ తడికెల్ని కూలర్లలో వాడతారు
40) పుణ్యము
41) వంకర
42) వర్షము, అట్నుంచి
43) ముసలితనము
44) నది
45) వినినంతనె ..... వివరింపదగున్
46) మంచిది
47) ఇంకా వయసు రాని
48) బురద గలది
49) ఒక గొప్ప పైంటర్
51) అగ్ని, అక్షరాలు అటూఇటూ
52) నదిలోనుండి చీలిన శాఖ
53) ... వాచా కర్మణా
55) సంతోషము
57) చెరసాల
59) చివర, అట్నుంచి
61) శరము
62) బ్రహ్మ సృష్టి చేస్తే, శివుడు చేసేది?
64) చీలిక
65) చేపలు పట్టేవాడికి కావలసినది
67) దీవి
68) పండులోంచి వచ్చేది
70) నినుజూచి .... వనమంతా
72) ఊరగాయలు పెట్టటానికి ఈ నూనె వాడతారు
74)...... చెలినే మరచితివో, తలిదండ్రుల మాట
76) తీసుకొని పోవు
77) ఇది ధూర్త లక్షణమట
78) ఉన్మాదము, అట్నుంచి
79) విత్తేముందు మొక్కలు ఉండే చోటు
81) కిటికీ
83) బంగారు రంగు
84) తగుదుమా? ఉఛాహం ... , అట్నుంచి
89) గిత్త
90)... పోయినోళ్ళ తీపి గురుతులు, పాడుతా
91) వక్రతుండాయ ధీమహి .... ప్రచోదయాత్
92) మొక్కజొన్న ..
95) నోట్లో ఇది లేకపోతే కష్టమట
96) ఆవులు
99) నడిచేది
100) అక్క మొగుడు

## మే నెల గళ్ళనుడికట్టు జవాబులు

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కా | ర్తీ | క | మా | స | ము | | శ | ల | భ | ము | | ఆ | ర | డు | గు | ల | | స |
| ము | భ | న | | భ | గ్గ | మ | ని | | గ | చ్చి | బౌ | లి | | వా | హ | న | యో | గం |
| డు | | క | | | రు | | | అ | వం | క | | ఎ | | ల | | ల | | స |
| | | ము | భ | లా | | | సు | | తు | | బ | డ | లి | క | | | భో | గం |
| బో | | | ర్త | వా | | కు | బే | రు | డు | | ల | బా | | | హి | మ | జ | |
| డి | బి | ట్టు | పె | | వ | ర | దా | | | సా | పా | టు | | | మా | | రా | క |
| గుం | | అ | త్త | | | చె | రు | వు | | వా | లు | | వ | పు | ల | | ఝ | న్న |
| డు | | | నం | ద | న | | | రు | క | స | | ము | న | వ | యా | | | ల |
| | | న | | ర | | బి | ల్వ | ద | ళ | ము | | | భో | గా | లు | | సో | లో |
| వా | | ము | న్య | హో | | ల | | | త్ర | | అ | ల | జ | డి | | ట | పా | |
| నా | జా | ఖ | | 58 స | ర్వ | ము | | | 59 ము | క | రి | గ | నా | | ట | క్క | న | |
| కా | మ | ము | | ము | | | అ | కు | | | కా | | లు | | పా | | ము | ద్ర |
| ల | | | | | న | య | నం | | దా | వ | లి | ది | | ఆ | కా | రం | | వ |
| ము | సి | ము | సి | న | వ్వ | | దం | | | నా | మం | | త | ది | య | | | వ |
| | రి | | రి | హి | లా | | | ఉ | న్న | మా | ట | | ని | | లు | ము | న | దా |
| హి | మ | తా | మా | | ట | | | క్క | చి | | | వా | వి | | | | వ్య | ర్థం |
| | ల్లె | | నో | రు | | మ | డ | మ | | వం | చా | యి | తీ | | కో | వ | ము | |
| వం | చె | | త్స | | దే | హి | | ని | రు | డు | | దా | రా | ను | తు | లు | | ఇ |
| జ | ట్టు | | వం | క | | మ | హి | షి | | గ | డు | లు | | త | లు | కు | | తి |

RNI No. TELTEL/2011/39497 JULY 2024 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st July Date of Posting:8th July







Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com www.chaitanyam.net, Printed at Planographers,5-8-300, Chirag Ali Lane,Abids,Hyderabad-500001

ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక!

రైతన్నలకు రుణ మాఫీ పండగ!





# రూ.2 లక్షల

# ఏకకాల రైతు రుణమాఫీ

---

**18 జూలై, 2024 నుండి**

**నేరుగా రైతుల రుణ ఖాతాల్లో డబ్బు జమ**

**ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం!**

ప్రచురించిన వారు: వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం